

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 142 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 28 సెప్టెంబర్ 2025 | వెల : 4/-

## ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటుకి దెబ్బ తగులుతోంది



- ఓటు చోరీపై మహేష్ గౌడ్ సంచలన ఆరోపణలు
- ఓటు చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలి
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్
- దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు చోరీ జరిగిందని నమ్ముతున్నారు
- ఓటు చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నాం



## ఆ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లే..

- ప్రచారంలో జోరు పెంచిన నటుడు విజయ్
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే, డీఎంకే మధ్యే పోటీ
- ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వనన్న విజయ్
- అవకాశవాద ఒప్పందాలతో తమిళనాడుకు ద్రోహం చేయనని వ్యాఖ్య
- బీజేపీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పొత్తు ఉండదని స్పష్టీకరణ

# నైపుణ్యంపై యువత ఫోకస్ పెట్టాలి

- తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి యువతకు నైపుణ్యాన్ని అందించాలని తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది
- నైపుణ్యం లేకపోతే సర్టిఫికెట్లు ఎందుకూ ఉపయోగపడవు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతాం
- సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

యువతకు నైపుణ్యం అందించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ పునర్ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు రేవంత్ రెడ్డి. మల్లెపల్లిలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలో మొట్టమొదట 1956లో ఐటీఐలను ప్రారంభించారని గుర్తుచేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాన్ని అందించాలన్న ఆలోచన గత ప్రభుత్వాలు చేయలేదని చెప్పుకొచ్చారు. కోర్సులను అప్‌గ్రేడ్ చేయకపోవడంతో కాలక్రమేనా - మిగతా3లో

## రాజ్యసభకు కేజ్రీవాల్?


- పంజాబ్ నుంచి రాజ్యసభకు పోటీలో ఉంటారని మళ్లీ ఊహాగానాలు
- ఆప్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉండి, ఇటీవలి ఉప ఎన్నికలో లుథియానా వెస్ట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందిన అరోరా స్థానంలో కేజ్రీవాల్ పోటీలో ఉంటారన్న చర్చ
- రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఈ అంశం తెరపైకి





## డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రాభివృద్ధి

- ఒడిశాలో ప్రధాని మోదీ
- 60,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు
- ఇక్కడి ప్రజలకు 50 వేల పక్కా ఇళ్లను అందించాం
- గిరిజన సమాజంలో వెనుకబడిన వారికి కూడా మేము ప్రత్యేక సహాయం అందిస్తున్నాం
- ఏ దేశమైనా ఆర్థికంగా సాధికారత సాధించాలంటే నౌకా నిర్మాణంపై దృష్టి సారించాలి
- డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది’



## చట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై ముందుకెళ్లాలి

- తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు సూచన
- బీసీ రిజర్వేషన్ల జీవోపై దాఖలైన పిటిషన్‌పై విచారణ
- రిజర్వేషన్ల జీవోను కొట్టివేయాలని మాధవరెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే
- బీసీల రిజర్వేషన్ల జీవో గెజిట్ కాకపోవచ్చని హైకోర్టుకు తెలిపిన ఏజీ సుదర్శన్‌రెడ్డి.

## భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారుల బదిలీ

- సీనియర్లతో సహా 23 మంది ఐపీఎస్‌ల బదిలీలు
- రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో ప్రభుత్వం ఒక పెను మార్పునకు శ్రీకారం
- రాష్ట్రంలో అత్యంత కీలకమైన పోలీస్ వ్యవస్థతో సహా ముఖ్య విభాగాలకు చెందిన 23 మంది ఐపీఎస్ అధికారులను తక్షణమే బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- ఈ మార్పుతో రాష్ట్ర హోంశాఖ, పౌర సరఫరాల శాఖ, ఆర్టీసీ వంటి ప్రధాన శాఖల్లో కొత్త సారథులు
- ఈ బదిలీల పరంపరలో అత్యంత కీలకమైన నియామకం



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో ప్రభుత్వం ఒక పెను మార్పునకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన పోలీస్ వ్యవస్థతో సహా ముఖ్య విభాగాలకు చెందిన 23 మంది ఐపీఎస్ అధికారులను తక్షణమే బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పుతో రాష్ట్ర హోంశాఖ, పౌర సరఫరాల శాఖ, ఆర్టీసీ వంటి ప్రధాన శాఖల్లో కొత్త సారథులు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ బదిలీల పరంపరలో అత్యంత కీలకమైన నియామకం, మీడియా వర్గాలతోపాటు, ప్రజల దృష్టిని ఆకర్షించింది. అదే హైదరాబాద్ నగర పోలీస్ - మిగతా3లో

## ఇండియాలో స్వదేశీ 4జీ సేవలు

- బీఎస్ఎన్ఎల్ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది
- పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ ‘భారత్ టెలికాం స్టాక్’ నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు
- ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది.




## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదల

- అనర్హత పిటిషన్లపై సోమవారం నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ
- 12 గంటలకు కాలె యాదయ్య, ఒంటిగంటకు మహిపాల్‌రెడ్డి, మధ్యాహ్నం 3 గంటలకు బండ్ల కృష్ణమోహన్ విచారణకు హాజరుకానున్నారు
- అక్టోబర్ 1న మరోసారి విచారణ కొనసాగనుంది.

హైదరాబాద్

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదలైంది. సోమవారం నుంచి అనర్హత పిటిషన్లపై విచారణ ప్రారంభం కానుంది. అనర్హత పిటిషన్లపై ఎల్లుండి నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేయనున్నారు. ఎల్లుండి ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను విచారించనున్నారు. 12 గంటలకు కాలె యాదయ్య, ఒంటిగంటకు మహిపాల్‌రెడ్డి, మధ్యాహ్నం - మిగతా3లో






## దేశంలో చొరబడేందుకు ఉగ్రవాదులు కాచుకుకూర్చున్నరు

- బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్
- తాజాగా నియంత్రణ రేఖ వెంబడి లాంచ్ ప్యాడ్స్ దగ్గర ఉగ్రమూకలు కాపు కాస్తున్నాయి
- ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు
- చొరబాటుయత్నాలను భగ్నం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం

# వైభవంగా శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి చక్రతీర్థం





**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేఎల్ఆర్**

**జల్ పల్లి,సెప్టెంబర్27(సూర్యరేఖ)** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారి చక్రతీర్థం వైభవంగా నిర్వహించారు.గత ఐదు రోజులుగా మామిడిపల్లి శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగి శనివారంతో ముగిసాయి.శనివారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య బాలభోగం ఆవాహనము, మహా పూర్ణాహుతి నిర్వహించారు. 11గంటలకు స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా కోనేరు వద్దకు తీసుకెళ్లి అభిషేకం నిర్వహించి, చక్రతీర్థం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని బాలాజీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి చక్రతీర్థ కార్యక్రమంలో పాల్గొని శ్రీవెంకటేశ్వరస్వామి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ...పచ్చని పంట పొలాల నడుమ కోలువు దీరిన ప్రాచీన వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ ఉత్సవాలను తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి మహిళ భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్,ఆలయ ధర్మకర్తలు చీమలదారి చెన్నయ్య, గొండ్యాల శేఖర్ ముదిరాజ్,ఎలిగపల్లి అనిత, కానుగుల భాస్కర్,గుర్జని రాధిక,అర్చకులు సుధీర్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



సాయంత్రం నిర్వహించిన ధ్వజా అవరోహణంతో ఉత్సవాలు ముగిసాయి.ఈ కార్యక్రమంలో నాయకులు లాల్ సతీష్ గౌడ్,దాతలు ఎడ్ల వాసుదేవారెడ్డి,మాజీ చైర్మన్ గోపాల్ యాదవ్ స్థానిక నాయకులు లాల్ విజయ్ గౌడ్,గుర్జని గణేష్ గౌడ్,సురేష్ గౌడ్,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రాభివృద్ధి

**భువనేశ్వర్ :** 'ఇప్పటివరకు మా ప్రభుత్వం దేశవ్యాప్తంగా నాలుగు కోట్లకు పైగా పక్కా ఇళ్లను నిర్మించింది. ఒడిశాలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, అతని బృందం అభివృద్ధి కోసం పాటుపడుతోంది. ఇక్కడి ప్రజలకు 50 వేల పక్కా ఇళ్లను అందించాం. గిరిజన సమాజంలో వెనుకబడిన వారికి కూడా మేము ప్రత్యేక సహాయం అందిస్తున్నాం. ఏ దేశమైనా ఆర్థికంగా సాధికారత సాధించాలంటే నౌకా నిర్మాణంపై దృష్టి సారించాలి. బీజేపీ ప్రభుత్వం ఈ దిశగా ప్రధాన అడుగు వేసింది. నౌకా నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు మేము రూ. 70 వేల కోట్ల ప్యాకేజీని ఆమోదించాం. ఇది భారతదేశానికి రూ. 4.5 లక్షల కోట్ల పెట్టుబడిని తెస్తుంది. డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది' అని ప్రధాని మోదీ తన ఒడిశా పర్యటనలో పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 27న ఒడిశాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఝూర్సుగూడలో, టెలికమ్యూనికేషన్స్, రైల్వేలు, ఆరోగ్య సంరక్షణ, ఉన్నత విద్య, నైపుణ్య అభివృద్ధి, గ్రామీణ గృహనిర్మాణం తదితర రూ. 60 వేల కోట్లకు పైగా విలువైన బహుళ ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఝూర్సుగూడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

ఈరోజు ప్రారంభమైన బెర్హంపూర్-ఉధ్నా అమృత్ భారత్ రైలు



గుజరాత్‌లోని ఒడియా ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని ఝూర్సుగూడ ర్యాలీలో ప్రధాని మోదీ పేర్కొన్నారు. బీఎస్ఎన్ఎల్‌కు చెందిన స్వదేశీ 4జీ సేవలు ఈరోజు ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ ర్యాలీకి ముందు ప్రధాని నరేంద్ర మోదీ అంత్యోదయ గృహ యోజన కింద 50 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ పథకం కింద వికలాంగులు, వితంతువులు, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్నవారు, ప్రకృతి వైపరీత్యాల బాధితులతో పాటు బలహీన గ్రామీణ కుటుంబాలకు పక్కా గృహాల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించనున్నారు.

డిజిటల్ ఇండియా ఫండ్ కింద, 18,900 కంటే ఎక్కువ 4ఉ టవర్లు నిర్మించడం జరిగింది. ఇవి మారుమూల ప్రాంతాలతోపాటు, సరిహద్దు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలోని సుమారు 26,700 గ్రామాలను కలుపుతాయి. ఈ టవర్లు 2 మిలియన్లకు పైగా కొత్త వినియోగదారులకు సేవలు అందిస్తాయి. ఈ టవర్లు సౌరశక్తితో నడిచేవి, వీటిని భారతదేశంలో అతిపెద్ద గ్రీన్ టెలికాం టవర్ కాంప్లెక్స్‌గా, స్థిరమైన మౌలిక సదుపాయాల వైపు ఒక అడుగు ముందుకు వేస్తాయి ప్రధాని మోదీ శంకుస్థాపన చేసి, అనేక రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఇవి కనెక్టివిటీని, ప్రాంతీయ అభివృద్ధిని పెంచుతాయి. వీటిలో సంబల్పూర్-సరళ రైలు ఫ్లైఓవర్ శంకుస్థాపన, కోరాపుట్-బైగూడ లైన్ డబ్లింగ్, మనబార్-కోరాపుట్-గోర్పూర్ లైన్ ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు ఒడిశా తోపా పొరుగు రాష్ట్రాల మధ్య వస్తువులు, ప్రజా రవాణానున మెరుగుపరుస్తాయి. స్థానిక పరిశ్రమలు, వాణిజ్యాన్ని కూడా బలోపేతం చేస్తాయి.బెర్హంపూర్-ఉధ్నా (సూరత్) మధ్య నడిచే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించారు. ఇది అంతర్ రాష్ట్ర ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. పర్యాటకాన్ని పెంచుతుంది. ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. బెర్హంపూర్‌లోని ఓఐఅఉ మెడికల్ కాలేజీ, సంబల్‌పూర్‌లోని ఎఐటూంఖీ లను ప్రపంచ స్థాయి సూపర్-స్పెషాలిటీ ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.

# ఆ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లే..

తమిళనాడుకు చెందిన ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు విజయ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. శనివారం తమక్కల్ జిల్లాలోని వెస్టర్న్ కొంగు రీజియన్‌లో విజయ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పైన, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపైన విమర్శల వర్షం కురిపించారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే పార్టీకి ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లేనని విజయ్ అన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో స్టాలిన్ ప్రభుత్వం బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని చూస్తోందని ఆరోపించారు. పరిస్థితులకు అనుగుణంగా మారిపోవడం డీఎంకే నేతలకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఇలాంటి అవకాశవాద రాజకీయాలను ప్రోత్సహించొద్దని ప్రజలకు సూచించారు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా తాము ఎప్పటికీ బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అవకాశవాద ఒప్పందాలతో తమిళనాడు రాష్ట్రానికి ఎన్నటికీ ద్రోహం చేయబోమని ఆయన తేల్చి చెప్పారు. ఈరోజు డీఎంకేకు ఓటు వేస్తే అది పరోక్షంగా బీజేపీకి ఓటు వేయడమే అవుతుందని అన్నారు. అధికార డీఎంకే కేంద్ర ప్రభుత్వంతో రహస్య ఒప్పందం కుదుర్చుకుందని ఆయన ఆరోపించారు. భవిష్యత్తులో తమిళనాడులో టీవీకే ప్రభుత్వం ఏర్పడితే రోడ్లు, పరిశుభ్రమైన తాగునీరు, ఆరోగ్య సంరక్షణ, మహిళల భద్రత వంటి ప్రాధాన్యతాంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఆచరణ యోగ్యమైన ప్రణాళికలను మాత్రమే తాము ప్రకటిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆకాశంలో కోటలు నిర్మించాలనే ఆలోచన తమకు లేదని ఆయన స్పష్టం చేశారు. అమెరికా తరహా రోడ్లు నిర్మిస్తామని ఆచరణకు అందని హామీలు ఇవ్వబోమని ఆయన తేల్చి చెప్పారు.

నమక్కల్ తమిళ స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచిన భూమి అని



ఆయన అభివర్ణించారు. నమక్కల్‌కు చెందిన పి. సుబ్బరాయన్ అణగారిన వర్గాలకు రిజర్వేషన్ హక్కుల సాధన కోసం అవిశ్రాంతంగా పోరాడారని గుర్తు చేశారు.

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికార డీఎంకే ఇప్పటికీ అమలు చేయలేకపోయిందని విజయ్ విమర్శించారు. ప్రతిపక్ష పార్టీ అన్నాడీఎంకే నేతలు కూడా తమ నాయకురాలు జయలలిత ఆదర్శాలను మరిచిపోయారని ఎద్దేవాచేశారు. పైకి 'అమ్మ' పేరును జపిస్తున్నప్పటికీ బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి రహస్యంగా చర్చలు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు తమిళనాడుకు రాష్ట్రానికి చేసిన మేలు ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రధాన పోరు టీవీకేకు, డీఎంకేకు మధ్య జరగనుందన్నారు. కాగా తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కొత్తగా ఏర్పాటైన టీవీకేతో సహా ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే కసరత్తులు మొదలుపెట్టాయి.

## ఇండియాలో స్వదేశీ 4జీ సేవలు




**న్యూఢిల్లీ :** ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది. శనివారం ఒడిశాలోని ఝూర్సుగూడలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది.ఈ కార్యక్రమంలో భాగంగా, సుమారు రూ.37,000 కోట్ల వ్యయంతో, సౌరశక్తితో పనిచేసే 97,500 మొబైల్ 4జీ టవర్లను ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశంలోని ప్రతి గ్రామానికి 4జీ సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన '100 శాతం 4జీ సాచురేషన్ ప్రాజెక్టు'కు కూడా ఆయన శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒడిశాలోని 2,472 గ్రామాలతో సహా దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని 26,700కు పైగా గ్రామాలకు తొలిసారిగా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో సుమారు 2.2 కోట్ల మంది పౌరులకు ప్రయోజనం చేకూరనుంది.ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ రూపకల్పనలో బీఎస్ఎన్ఎల్‌తో పాటు దేశీయ టెక్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్), తేజస్ నెట్‌వర్క్స్ లిమిటెడ్ కీలక పాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా టీసీఎస్ డేటా సెంటర్ల ఏర్పాటు, నెట్‌వర్క్ నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వర్తించగా, సీ-డాట్ కోర్ అప్లికేషన్‌ను, తేజస్ నెట్‌వర్క్స్ బేస్ స్టేషన్లు, రేడియో పరికరాలను అందించాయి. లక్షకు పైగా సైట్లలో ఈ స్వదేశీ పరికరాలను విజయవంతంగా నెలకొల్పారు. ఈ నెట్‌వర్క్ పూర్తిగా క్లౌడ్ ఆధారితమైనది కావడంతో, భవిష్యత్తులో సులభంగా 5జీకి అప్‌గ్రేడ్ చేసేందుకు వీలుంటుందని అధికారులు తెలిపారు.ఈ విజయంతో, సొంతంగా 4జీ, ఆపై టెక్నాలజీలను అభివృద్ధి చేసిన డెన్మార్క్, స్వీడన్, దక్షిణ కొరియా, చైనా వంటి అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. టెలికాం పరికరాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక ముందడుగు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**గ్రామీణ భారత్‌కు డిజిటల్ వరం**

ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ జె. రవి మాట్లాడుతూ, "ఇది జాతి గర్వించదగ్గ చారిత్రాత్మక విజయం. టీసీఎస్, తేజస్ నెట్‌వర్క్స్, సీ-డాట్ భాగస్వామ్యంతో నిర్మించిన మా స్వదేశీ 4జీ నెట్‌వర్క్, ఆత్మనిర్భర్ భారత్ నినాదానికి నిలువుటద్దం" అని అన్నారు. టీసీఎస్ సలహాదారు, తేజస్ నెట్‌వర్క్స్ ఛైర్మన్ ఎన్. గణపతి సుబ్రమణియం మాట్లాడుతూ, "సొంతంగా టెలికాం టెక్నాలజీని అభివృద్ధి చేసిన అతికొద్ది దేశాల సరసన భారత్‌ను నిలబెట్టడం మాకు గర్వకారణం. బీఎస్ఎన్ఎల్‌లో ఈ నెట్‌వర్క్‌ను విజయవంతంగా వ్యవస్థీకృతం చేయడం దేశంలోని ప్రతి మూలకు శక్తివంతమైన డేటా, వాయిస్ నెట్‌వర్క్‌ను తీసుకెళ్లడంలో చరిత్రాత్మకమైనది" అని వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య, స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు, 24 గంటల టెలిమెడిసిన్ వంటి సేవలు అందుబాటులోకి రావడానికి ఈ నెట్‌వర్క్ దోహదపడుతుంది. ప్రధాని మోదీ కలలు కన్న 'డిజిటల్ ఇండియా' లక్ష్య సాధనలో ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు

## రాజ్యసభకు కేజ్రీవాల్?




**న్యూఢిల్లీ:** ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ పంజాబ్ నుంచి రాజ్యసభకు పోటీలో ఉంటారని మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. ఆప్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉండి, ఇటీవలి ఉప ఎన్నికలో లుధియానా వెస్ట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందిన అరోరా స్థానంలో కేజ్రీవాల్ పోటీలో ఉంటారన్న చర్చ జరుగుతోంది. అయితే, రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఈ అంశం తెరపైకి వచ్చింది. ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 24న ఓటింగ్ కాగా, నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 13 ఆఖరు తేదీ. రాజ్యసభకు వెళితే జాతీయ అంశాలపై ఎన్డీయేను ఢీకొట్టడంతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేయగలరన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆప్(%ూూాా%)నకు భారీ షాక్ తగిలిన విషయం తెలిసిందే. ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా అగ్రనేతలు మనీశ్ సిసోదియా, సత్యేందర్ జైన్ ఓడిపోయారు. ఢిల్లీ అసెంబ్లీ స్థానంలో కేజ్రీవాల్ మూడు వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ విజయం సాధించారు.

## దేశంలో చొరబడేందుకు ఉగ్రవాదులు కాచుకుకూర్చున్నరు

అంతర్జాతీయ సరిహద్దును దాటుకొని దేశంలోకి చొరబడేందుకు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేస్తున్న ప్రయత్నాలను భారత సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. అయినా ఉగ్రవాదులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు. తాజాగా నియంత్రణ రేఖ వెంబడి లాంచ్ ప్యాడ్స్ దగ్గర ఉగ్రమూకలు కాపు కాస్తున్నాయని బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్ తెలిపారు. కశ్మీర్ లోయలోకి చొరబడేందుకు ఉగ్రమూకలు నియంత్రణ రేఖ వెంబడి కాపు కాస్తున్నాయని నిఘా వర్గాల నుంచి సమాచారం అందినట్లు ఆయన వెల్లడించారు. ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని, చొరబాటుయత్నాలను భగ్నం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శీతాకాలం ప్రారంభానికి ముందు ఉగ్రముఠాలు కశ్మీర్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తుంటాయని అన్నారు. బాందిపొరా, కుప్వారా సెక్టార్లలోని ఎల్ఓసీ మీదుగా ఉన్న లాంచ్ ప్యాడ్‌లలో ఉగ్రవాదుల ఉనికి ఉన్నట్లు గుర్తించామని అశోక్ యాదవ్ తెలిపారు. ఉగ్రవాదులు కశ్మీర్‌లోకి చొరబడడానికి తగిన సమయం కోసం వేచి చూస్తున్నారని, అయితే వారి చొరబాటు యత్నాన్ని భగ్నం చేయడానికి జమ్ముకశ్మీర్‌లో బీఎస్ఎఫ్, సైన్యం అలర్ట్‌గా ఉన్నాయని చెప్పారు.

# ఉస్మాన్ సాగర్,హిమాయత్ సాగర్ జలాశయాలకు వరద ఉధృతి





**ఉస్మాన్ సాగర్ 15 గేట్లు,హిమాయత్ సాగర్ 11గేట్లు గేట్లు ఎత్తివేత..**

**ఉధృతంగా ప్రవహిస్తోన్న మూసీ నది జిహెచ్ఎంసి అప్రమత్తం**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** హైదరాబాద్‌కు నీటి వనరులైన జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్,హిమాయత్ సాగర్‌లకు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద ఉధృతి పెరిగింది. అధికంగా వచ్చిన నీటిని నియంత్రించేందుకు అధికారులు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో ఉస్మాన్ సాగర్ 15 గేట్లు 9 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్‌ఫ్లో 12,600,ఔట్‌ఫ్లో 13,335 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటినిల్వ 3.9 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 3.67 టీఎంసీలుగా ఉంది. హిమాయత్ సాగర్‌కు కూడా వరద పోటెత్తింది. సాగర్ 11గేట్లు 6 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. హిమాయత్ సాగర్ ఇన్‌ఫ్లో 18,500, ఔట్‌ఫ్లో 20,872 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటినిల్వ 2.97 టీఎంసీలు,ప్రస్తుతం నీటి నిల్వ 2.76 టీఎంసీలుగా ఉంది. ఈ క్రమంలో మూసీ వైపు ఎవరూ వెళ్లొద్దని పోలీసులు జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరిస్తున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఇప్పటికే మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఆయా ప్రాంతాల్లో బారికేడ్లను పోలీసులు ఏర్పాటు చేశారు.

# సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు సన్మానం




**దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం..**

**పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్26(సూర్యరేఖ)** ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించ తలపెట్టిన సేవా పక్వాడ్ కార్యక్రమానికి ఎంతో స్పందన వస్తుందని రాజేంద్రనగర్ నియోజక వర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సేవా పక్వాడ్ కార్యక్రమాన్ని డివిజన్ పార్టీ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు సన్మానం,దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నరేంద్రమోడీ జన్మదిన ఉత్సవాలలో భాగంగా వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఎల్లప్పుడూ ఆ మహనీయుడు ప్రజాసేవలో ఉండే విధంగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వికలాం గులకు గుండె ధైర్యం నింపుతూ మేమున్నా మంటూ ప్రోత్సహిస్తూ వారికి గౌరవప్రదంగా సన్మానిస్తూ వారికి సొంత నిధులతో నిత్యవసర సరుకులు ఉపకార వేతన కింద అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని వికలాంగుల కొరకే ఆలోచించి తీసుకొచ్చిన నరేంద్రమోడీకి మరొకసారి ధన్యవాదాలు తెలుపుతూ ఎల్లప్పుడూ అండగా తోడుగా ఉంటానని అధైర్యపడొద్దని ధైర్యంగా ముందుకు సాగాలని వికలాంగులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని అదే విధంగా వికలాంగులు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు అడికే జనార్ధన్,రావుల భాస్కర్ మురళీధర్ రెడ్డి,చెన్ రెడ్డి బుచ్చిరెడ్డి, మన్మోహన్ రెడ్డి,మధుసూదన్‌రెడ్డి జగన్ రామారావు,శేఖర్



సంతూగౌడ్,తలారి చిన్నా శ్రీకాంత్ రెడ్డి,నర్సిరెడ్డి పృథ్వి ముదిరాజ్ బాలరెడ్డి కుట్టి జనార్ధన్ రెడ్డి, శశిధర్ రెడ్డి,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి సచిన్ అడికె శివ మజర్ సీహెచ్.ప్రభుదాస్ హనుమంత్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారుల బదిలీ

-మొదటిపేజీ తరువాయి

కమిషనర్ (సీపీ) పోస్టు. రాష్ట్ర రాజధాని, టెక్నాలజీ హబ్ అయిన హైదరాబాద్‌లో శాంతిభద్రతలను పర్యవేక్షించే అత్యున్నత బాధ్యతను సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలు, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ నిర్వహణ, ముఖ్యంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర స్థాయి ప్రముఖుల భద్రతను పర్యవేక్షించే ఈ కీలక స్థానంలో సజ్జనార్ నియామకం రాష్ట్ర పోలీసు యంత్రాంగానికి కొత్త శక్తిని ఇవ్వనుంది.

### హోంశాఖకు సీవీ ఆనంద్

రాష్ట్ర హోంశాఖ పరిపాలనా వ్యవహారాల్లో పటిష్టతను తీసుకురావడానికి ప్రభుత్వం అత్యంత కీలకమైన మరో నిర్ణయం తీసుకుంది. హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. పోలీస్ బలగాల నిర్వహణ, ఆస్తులు, మౌలిక సదుపాయాలు, రక్షణ సంబంధిత విధాన నిర్ణయాలు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఉంటాయి.సీవీ ఆనంద్ నియామకం ద్వారా, రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు చెందిన సీనియర్ అధికారి, పరిపాలనా విభాగాన్ని పర్యవేక్షించడం వలన, లా అండ్ ఆర్డర్ విభాగాలు, పరిపాలన మధ్య సమన్వయం మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ఈ నియామకం ద్వారా పాలనలో వేగం, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

### ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్


ఏదైనా రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణకు, ప్రభుత్వాన్ని రక్షించడానికి మూల స్తంభంలా పనిచేసే విభాగం ఇంటెలిజెన్స్ . కీలకమైన సమాచారాన్ని సేకరించడం, ఉగ్రవాద బెదిరింపులను, అంతర్గత భద్రతా సమస్యలను ముందుగానే పసిగట్టడం ఈ విభాగం బాధ్యత. ప్రభుత్వం ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్‌ను నియమించడం ద్వారా, రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించిన ముందస్తు వ్యూహాలను పటిష్టం చేయడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఒక కీలక సమయంలో, అత్యంత నమ్మకస్తుడైన, అనుభవజ్ఞుడైన అధికారికి ఈ బాధ్యతలు అప్పగించడం వ్యూహాత్మక చర్యగా చెప్పవచ్చు. ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో, అవినీతి నిరోధక శాఖలో (ఏసీబీ) కూడా సమర్థులైన అధికారులను నియమించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్‌ను ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు, అవకతవకలను గుర్తించడంలో ఈ విభాగం కీలక పాత్ర పోషిస్తుంది. శిఖా గోయల్ నియామకం ద్వారా విజిలెన్స్ విభాగానికి కొత్త దిశానిర్దేశం లభించనుంది. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విషయానికి వస్తే, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఒక సీనియర్ అధికారి అదనపు బాధ్యతలు స్వీకరించడం వలన, ఏసీబీ విచారణల్లో సమగ్రత, పారదర్శకత పెరుగుతాయని అంచనా. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

1. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఆర్టీసీ ఆర్థిక స్థిరత్వం, ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం నాగిరెడ్డి ముందున్న ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి. ఇప్పటి వరకు ఈ విభాగంలో సజ్జనార్ తన మార్క్ చూపించారు. దాన్ని కొనసాగిస్తా లేదంటే ప్రత్యేక స్టైల్‌ను అనుసరిస్తారా అనే ఆసక్తి ఉంది.

2. పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్రను నియమించారు. ఆహార భద్రత, రేషన్ పంపిణీ వంటి అత్యంత సున్నితమైన, ప్రజలతో ప్రత్యక్ష సంబంధం ఉన్న ఈ శాఖ బాధ్యతలను స్టీఫెన్ రవీంద్రకు అప్పగించడం ద్వారా, పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

మొత్తం 23 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులు, కేవలం అధికారుల మార్పులు మాత్రమే కాదు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ, ముఖ్య పాలనా విభాగాలకు సమర్థత, అనుభవం కలిగిన అధికారులను నియమించడం ద్వారా, పాలనా యంత్రాంగాన్ని మరింత దృఢంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పం ఇందులో కనిపిస్తోంది.

## చట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై ముందుకెళ్లాలి



చట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై ముందుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. బీసీ రిజర్వేషన్ల జీవోపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు శనివారం విచారించింది. రిజర్వేషన్ల జీవోను కొట్టివేయాలని మాధవరెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై జస్టిస్ అభినందన్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ పిటిషన్ వేసిన మాధవరెడ్డి.. బీసీ రిజర్వేషన్లను 27శాతం నుంచి 42శాతానికి పెంచారని ఆరోపించారు. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 60శాతం దాటిందని.. రాజ్యాంగంలో 50శాతం రిజర్వేషన్లు దాటకూడదనే నిబంధన ఉందని పిటిషనర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల జీవోను గెజిట్ చేశారా? అని కోర్టు ప్రశ్నించింది. హైకోర్టు ప్రశ్నకు స్పష్టమైన సమాధానాన్ని పిటిషనర్ తరఫు న్యాయవాది ఇవ్వలేదు. దాంతో గెజిట్ చేయకముందే హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని కోర్టు ప్రశ్నించింది. బీసీల రిజర్వేషన్ల జీవో గెజిట్ కాకపోవచ్చని హైకోర్టుకు తెలిపిన ఏజీ సుదర్శన్‌రెడ్డి. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మాత్రమే ఉండాలని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. నూతన జీవో వల్ల రిజర్వేషన్ పరిమితి 67శాతానికి చేరిందని.. బీసీ రిజర్వేషన్లు 35శాతం పెంచుతూ 2018లో జీవో ఇచ్చారన్నారు. 2018లో ఇచ్చిన జీవోను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసిందని తెలుపగా.. తమిళనాడులో రిజర్వేషన్లు 69శాతానికి పెంచారు కదా? అని హైకోర్టు ప్రశ్నించింది. తొమ్మిదో షెడ్యూల్‌లో పెట్టి రిజర్వేషన్ పెంచారని చెప్పిన పిటిషన్ తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం అది సుప్రీంకోర్టులో విచారణలో ఉందని పిటిషనర్ తెలిపారు. పంచాయతీరాజ్ చట్టంలోని 285ఏ ని సవరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారని.. అసెంబ్లీ తీర్మానం ప్రస్తుతం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందన్నారు. స్థానిక ఎన్నికలపై అక్టోబర్ 6 వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉంటారా అని ఎస్ఈసీ తరఫు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం సమాధానం చెప్పేందుకు సమయం కోరారు. బీసీల రిజర్వేషన్లపై చట్ట ప్రకారమే ముందుకెళ్లాలని.. ఈ మేరకు విచారణ అక్టోబర్ 8వ తేదీకి డివిజన్ బెంచ్ వాయిదా వేసింది. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా మెరిట్ ఆధారంగా పిటిషన్‌ను విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది.

## ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటుకి దెబ్బ తగులుతోంది

**హైదరాబాద్ :** ఓటు చోరీతోనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడోసారి అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటు చోరీ జరిగిందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని పేర్కొన్నారు మహేష్ కుమార్ గౌడ్. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను టీపీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకూ ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు చోరీ ఉందని ఆరోపించారు. ఓటు చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్. ఓటు చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటుకి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు. దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు చోరీ జరిగిందని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు చోరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు చోరీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటు చోరీని అరికట్టాలని కోరారు. ఓటు చోరీ సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిహార్‌లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదల

-మొదటిపేజీ తరువాయి

3 గంటలకు బండ్ల కృష్ణమోహన్ విచారణకు హాజరుకానున్నారు. అక్టోబర్ 1న మరోసారి విచారణ కొనసాగనుంది. కాగా, పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్‌లు నిన్న (శుక్రవారం) రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిశారు. మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్‌లో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒక్కో ఎమ్మెల్యే స్పీకర్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. స్పీకర్ ఇచ్చిన నోటీసులకు సమాధానమిచ్చేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్‌ను కోరినట్టు సమాచారం. అయితే, ఎమ్మెల్యేలకు ఇచ్చిన నోటీసులపై ఈ నెల 29వ తేదీ నుంచి స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రత్యక్ష విచారణకు ఇవాళ షెడ్యూల్ విడుదలైంది.

## తెలుగు రాష్ట్రాల్లో వానలే..వానలు

**హైదరాబాద్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది.. ప్రస్తుతం వాయుగుండం.. వాయువ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో దక్షిణ ఒడిశా–ఉత్తరాంధ్ర తీరాల్లో కొనసాగుతోంది.. గడిచిన 6 గంటల్లో, గంటకు 10కిమీ వేగంతో కదిలిన వాయుగుండం.. ప్రస్తుతానికి పూరికి 60 కి.మీ. గోపాల్‌పూర్(ఒడిశా)కి 70కి.మీ.,కళింగపట్నం(ఏపీ)కి 180 కి.మీ దూరంలో కేంద్రీకృతం అయింది.. మరికాసేపట్లో వాయుగుండం.. గోపాల్‌పూర్‌కు దగ్గరగా దక్షిణ ఒడిశా –ఉత్తరాంధ్ర తీరాలలో దాటనుంది. దీనికి తోడు తెలంగాణ ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు సగటు సముద్ర మట్టం నుండి 7.6 కి మీ మధ్యలో ద్రోణి కొనసాగుతోంది.. వాయుగుండం, ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ.. నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు అలర్ట్ జారీ చేసిందివాయుగుండం, ద్రోణి ప్రభావంతో శనివారం, ఆదివారం తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ రోజు తెలంగాణలోని హనుమకొండ, జనగాం, జోగుళాంబ గద్వాల, కామారెడ్డి, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మెదక్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నిజామాబాద్, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసిందిఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, కొమరం భీమ్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నల్లగొండ, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాలలో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది..

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభించిన ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్





**ఉమ్మడి ఆదిలాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామ సమీపంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్,ను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 65 ఏటిసి సెంటర్లను టాటా సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించగా అందులో ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ జన్నారం రెండు ప్రాంతాలలో రెండు ఏటీసీ సెంటర్లు రావడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమన్నారు. విద్యార్థులు పాఠాలను చక్కగా నేర్చుకొని ప్రయోగాత్మకంగా విశ్లేషించగలిగితే భవిష్యత్తులో మంచి ఉద్యోగం సంపాదించవచ్చని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏటీసీలో అడ్మిషన్ తీసుకుని ప్రతిరోజు కళాశాలకు హాజరవుతూ మంచి నైపుణ్యాలను కనబరిచిన ప్రతి విద్యార్థికి నెలకు రెండు వేల చొప్పున ప్రతినెల విద్యార్థికి స్టాఫ్ అండ్ రూపంలో అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.నైపుణ్యం కనబడచిన విద్యార్థులను జయపూర్ అమెరికా ఉద్యోగాలు ఇచ్చి మంచి జీతం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఏటీసీ సెంటర్కు చెట్టు ప్రహరీగోడ ఓనైట్ వాచ్మెన్ అవసరం ఉందని ఏటీసీ ప్రిన్సిపాల్ బండి రాములు కోరగా ఎమ్మెల్యే స్పందించి త్వరలో ఆ పనులు పూర్తయ్యేటట్టు చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏటిసి ప్రిన్సిపాల్ బండి రాములు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులతో పాటు మండల విద్యాధికారి విజయ్ కుమార్,తహసిల్దార్ రామ్మోహన్ రావు,స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎక్స్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇషాక్ కాంగ్రెస్ మండల నాయకుడు ముజాఫర్ అలీఖాన్ ఏఎంసి చైర్మన్ లక్ష్మీనారాయణ,మాజీ ఎంపీటీసీ రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రిన్సిపాల్ బండి రాములు అతి ఉత్సాహం..**


**ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ నాయకులు..**

జన్నారంకు ఏటీసీ సెంటర్ను తానే తెచ్చినట్టుగా అతి ఉత్సాహం ప్రదర్శిస్తున్న జన్నారం ఏటీసీ ప్రిన్సిపాల్ బండి రాములుపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతున్న సమయంలో తానే ఏటీసీ సెంటర్ యజమాని అనే స్థాయిలో వ్యవహరించిన పెన్సిపాల్ పై ఎక్స్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇషాక్,జన్నారం కాంగ్రెస్ మండల నాయకులు ముజాఫర్ అలీఖాన్, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.నీవు ఒక ప్రిన్సిపాల్ విద్యా బోధనపై దృష్టి పెట్టి అవకతవకలు జరగకుండా చూసుకోవాలి తప్ప అనవసర విషయాలలో తల దూర్చకూడదని హెచ్చరించారు.

# జడ్పీటిసి అభ్యర్థి రేసులో... కాంగ్రెస్ పార్టీ ఆశావాహులు







**కొల్చారం,సెప్టెంబర్27(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండల జడ్పిటిసి అభ్యర్థి రేసులో ఆశావాహులు,నువ్వా నేనా అన్నట్టుగా ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుండి కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన ఏల్లుగారి శ్రీనివాసరెడ్డి,కొల్చారం మండలం చిన్న ఘనపూర్ సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చెరుకైన పాత్ర వహించి కొల్చారం మండలాన్ని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసినటువంటి మల్లేశంగౌడ్ కష్టకాలంలో పార్టీ గురించి కష్టపడ్డ మల్లేశంగౌడ్ కొల్చారం మండలం జడ్పిటిసి అభ్యర్థి రేసులో ఉన్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు.

# అభివృద్ధే లక్ష్యం-ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా





**మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్26(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ బుద్వేల్ లో మంచినీటి పైపులైన్ పనులను రూ.54 లక్షలతో చేపట్టారు. బుద్వేల్ రైల్వే స్టేషన్ నుంచి బెంగళూరు హైవే రోడ్ వరకు మురుగునీటి లైన్ పనులను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకటేశ్వర కాలనీ శ్రీరామ్ నగర్, బుద్వేల్ రైల్వే స్టేషన్,స్ట్రీమ్ అవుట్లెట్,టు కనెక్షన్ టు కనెక్షన్ రేనిక్ ఓవర్ ఫ్లోను నివారించడానికి ఇది ఉపయోగపడుతుందని అన్నారు.దీనివల్ల ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా ఉంటుందని తెలిపారు. డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ఒక ఎజెండాతో ముందుకు సాగుతున్నామని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తూ డివిజన్ ను ఆదర్శవంతంగా డివిజన్ ను తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం ఎన్.సాయి లక్ష్మి డీజీఎంలు వీ.రేణుక ఖాజా జోహార్ జియో,పార్టీ నాయకులు,డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్,శ్రీకాంత్ రెడ్డి,రావుల భాస్కర్ మురళీధర్ రెడ్డి,మాజీ డివిజన్ ప్రెసిడెంట్,బుచ్చి రెడ్డి మన్మోహన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి కిషోర్ జగన్ భరత్ రామారావు,శేఖర్,సంతు గౌడ్,తలారి చిన్నా,పృథ్వి ముదిరాజ్ బాల రెడ్డి,కుట్టి జనార్దన్ రెడ్డి,శశిధర్ రెడ్డి,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి,సచిన్,అడికి శివ మజర్,సీహెచ్ ప్రభుదాస్ హనుమంత్ రెడ్డి,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# కూలుతున్న హిమాలయాలు

కొండచరియలు విరిగిపడటం, ఉధృతమైన వరదల రూపంలో హిమాలయాలు మనతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూనే ఉన్నాయి. ఇవన్నీ దేవుని చర్యలు కావని శాస్త్ర విజ్ఞానం మనకి చెబుతూనే ఉంది. దీనికి కారణం పర్యావరణ విధ్వంసం, కార్పొరేట్ దురాశ, రాజకీయ నిర్లక్ష్యమే! హిమాలయాలు ప్రమాదంలో ఉన్నాయి.ఇటీవలి ఘటనలు పంజాబ్‌లో వరదలు, జమ్ముకాశ్మీర్‌లో హఠాత్తుగా కురిసిన కుండపోత వానలు ఉత్తరాఖండ్‌లో బురదమేట వేయడంతో గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకు పోవడం, ఒకప్పుడు తాత్కాలిక ప్రకృతి వైపరీత్యాలుగా పరిగణించబడేవి. కాని, నేడు నిరంతర పరిణామాలైపోయాయి. ఒక్కరాత్రి కురిసిన కుండపోత వాన శతాబ్దాల మానవ నివాసాల్ని తుడిచిపెట్టేయడం ఒక భయానక, సాధారణ ఘటనగా మారిపోయింది. ఇదంతా ఒక క్రూరమైన పరిస్థితికి దారితీస్తుంది. ముందు మీడియా వాలిపోతుంది. జరిగిన దుర్ఘటనను, దాని ఫొటోలను, అక్కడి బీభత్సాన్ని ప్రపంచానికి వెదజల్లుతుంది. రాజకీయ నాయకులు సంతాప సందేశాల్ని వెళ్లగక్కుతారు. "వీరోచిత"మైన తాత్కాలిక ఉపశమన చర్యలు ప్రకటిస్తారు. కెమేరాలు అవతలికి పోగానే చేసిన వాగ్దానాలు గాల్లో కలిసిపోతాయి. మరో ఉపద్రవం వచ్చేంతవరకు చెవులు చిల్లులు పడేంత నిశ్శబ్దం అలుము కుంటుంది. పొంచి వున్న అసలు జబ్బును కాక రోగ లక్షణాలకు గోశాయి చిట్కాలు వేయటం మన పాలకులకు అలవాటైపోయిన విద్య. ఇటీవలి దుర్ఘటన ఒక సంక్షోభం. అది అర్థం కావాలంటే పైపైన చూస్తే చాలదు. లోతుల్లో కెళ్లి పరిశీలించాలి. పాలకులు చెప్పే అభివృద్ధి నమూనా ఎంతటి బోలైందో నిష్ణాతులైన శాస్త్రవేత్తలు ఏమి చెప్తున్నారో వినాలి. ఉత్తరాఖండ్‌కు చెందిన భూగర్భ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.పి.సతి "ప్రస్తుత ప్రమాదకర వర్షాలకు కారణం ఒక అరుదైన ప్రమాదకర వాతావరణ మార్పుల 'కాక్ టెయిల్' అంటారు" ఉత్తర భారతదేశంలో వర్షాలు ఏడాదిలో రెండు పద్ధతుల్లో పడతాయట. ఒకటి నైరుతి రుతుపవనాలు. రెండు పశ్చిమానున్న కల్లోల పరిస్థితివల్ల. రెండవది చలికాలంలో రాగా, మొదటిది ఎండాకాలంలో వస్తుంది. ఏమైనా, కొన్ని సందర్భాల్లో నైరుతీ వర్ష రుతువు జూన్ నుండీ సెప్టెంబరు మధ్య ఎండాకాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో చురుగ్గా ఉంటోంది. పడమటి కల్లోల పరిస్థితులు కూడా ఇదే సమయంలో అదనంగా, అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడన పరిస్థితులు విపరీతమైన తేమతో కలిసి హిమాలయాలవైపు కదుల్తాయి. ఇది మూడురకాల తేమ సంగమించే పరిస్థితుల్ని సృష్టిస్తున్నాయి. ఇది పశ్చిమ హిమాలయాల్లోనూ, ఒకింత మధ్య హిమా లయాల్లోనూ విపరీత వర్షపాతానికి కారణమవుతున్నది. ఇది వారం దాకా కొనసాగుతోంది. 2013లో కేదార్‌నాథ్‌లో వచ్చిన వరదల ఉపద్రవానికి కారణమైంది. నేటి పరిస్థితికీ అదే కారణం. అల్పపీడన ద్రోణి ఉత్తరాఖాండ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలపై కేంద్రీకరించి ఉండింది. దీనివల్ల తూర్పునున్న కాళీనది నుండి సట్లెజ్ వరకు 16, 17 నదులకు ఏకకాలంలో వరదలొచ్చాయి. ఇటీవలి వరకు ఈ అల్పపీడన ద్రోణి పశ్చిమ హిమాలయాలపై నుంది. కాశ్మీర్ నుండి ఉత్తరాఖాండ్ వరకు ప్రతి నది ప్రమాద సూచికకు దగ్గరిగా లేదా దాటి ప్రవహిస్తున్నాయి. ఈ కాలంలో మైదాన ప్రాంతంలో విస్తృతంగా వరదలొస్తున్నాయి. ఈ వరదలకు కారణం పర్యావరణ మార్పులేననేది స్పష్టం. పైగా వర్షాకాలంలో పూర్తి మార్పులు సంభవిస్తున్నాయి. ఈ పరిస్థితి గతంలో అరుదుగా చూసేవారం. నేడు హిమాలయ పర్యావరణ వ్యవస్థ పెళుసు(ఫ్రైజైల్)గా తయారైంది. వాతావరణ పరిస్థితులు భారీవానలకు కారణమైతే, మానవ చేష్టలు ఈ వాతావరణ మార్పులను మానవ కారక మహావిపత్తుగా మార్చాయి. ఇది ప్రకృతి కారక సంక్షోభంకాదు. ఇది ప్రాధాన్యతల వల్ల ఏర్పడిన సంక్షోభం. మనం ఎలా అభివృద్ధి చెందాలో, ఎవరికోసం అభివృద్ధి చెందాలో నియంత్రించకపోతే మన నిర్లక్ష్యాన్ని హిమాలయాలు గుర్తుచేస్తూనే ఉంటాయి. హిమాలయాల వయసు తక్కువ. భూమి పలకల కదలికల (టెక్టానిక్ మూవ్‌మెంట్) వల్ల ఏర్పడ్డాయి. అందుకే భారీ నిర్మాణాలు ఇక్కడ జరుగరాదు. చాలా ఆచితూచి నిర్మాణాలు జరపాలి. నేడు దీనికి భిన్నంగా జరుగుతోంది. అది ప్రమాదకరమైంది. అడవుల విధ్వంసం, భారీ ప్రాజెక్టుల కోసం జరిగే బ్లాస్టింగులు, నదీ గర్భంలో జరిగే ఇసుక తవ్వకాలు, నిలకడలేని చోట జరిగే నిర్మాణాలు ఇప్పటికే పెళుసైన హిమాలయాల్ని మరింత ప్రమాదంలోకి నెడుతున్నాయి. ఎంతవరకూ మానవ కార్యకలాపాలు అనుమతించగలవో హిమాలయాలకు ఒక లెక్కుంది. కాని విపరీతమైన నిర్మాణాలు, ప్రణాళికలేని టూరిజం, అన్ని వాతావరణాలకు (ఆల్ వెదర్) సరిపోయే రోడ్ల పేర నిర్మించిన చార్‌ధామ్ రోడ్డు వంటివి ఈ లెక్కను దాటుతున్నాయి. ఇవన్నీ ఈ ప్రాంతాన్ని మరింత దుర్బలంగా తయారు చేస్తున్నాయి. మనం వెంటనే కదలకపోతే పర్యావరణం మళ్లీ మార్చ వీలులేని స్థితికి నెట్టబడుతుంది. దానివల్ల మైదాన ప్రాంత ప్రజలతో సహా కోట్లాది ప్రజల జీవితాలు ప్రమాదంలో పడతాయి. గత కొద్ది దశాబ్దాలుగా హిమాలయాల కథ ఈ ప్రమాదకర పరిణామంలో ఉంది. నదుల వెంట నిర్మించిన రోడ్లు పథకంలేని పట్టణీకరణకు గుర్తుగా మిగి లాయి. వరదలు వచ్చే ప్రాంతంలో పుట్టుకొచ్చిన పట్టణాలు, అస్థిరమైన పర్వత సానువుల్లో బహుళ అంతస్తుల భవనాలు, హొటళ్లు, పాఠశాలలు వంటి నిరంతర ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. వీటికి ఎటువంటి భూగర్భ అంచనాలు గాని, నియంత్రణలు గానీ లేవు. ఉదాహరణకు 'ధరాలీ'నే తీసు కుందాం. అది కొంత ఎత్తులోనే ఉంది. కాని కొట్టుకొచ్చిన ఒండ్రు, మట్టిపై నిర్మించిన మరో గ్రామం ధ్వంస మైపోయింది. దానికి బాధ్యులెవరు? అక్కడ నిర్మాణానికి అనుమతించిన ప్రభు త్వమా? ప్రమాదం ఉంటుందని తెలిసినా ఇండ్లు నిర్మించుకున్న ప్రజలా? బతుకు దెరువుకు అంతకంటే మార్గంలేని పరిస్థితులా? నిజానికి మనందరిదీ సమిష్టి బాధ్యతే! ముందే స్క్రిప్ట్ అంతా తెలిసినా మనం నిర్లక్ష్యం చేశాం. హిమాచల్‌లోని ఛిర్‌గావ్‌నే తీసుకుందాం. 1997లో మేఘ విస్ఫోటనం 200 మందిని బలిగొంది. దానికి ఆనాడు ప్రకృతిని నిందించారందరూ! కానీ, అది మానవ తప్పిదం. నిర్లక్ష్య నిర్ణయాలు, కార్పొరేట్ల పేరాశతో అస్థిరమైన అభివృద్ధి నమూనా పర్వతాన్ని పెళుసుగా తయారుచేసింది. స్థానిక ప్రజలకు తెలిసిన విషయాలుగాక అశాస్త్రీయ ప్లానింగ్ ఫలితమిది. 28 ఏండ్ల తర్వాత అదే ఛిర్‌గావ్ నేడు మరింత చిక్కటి జనసాంద్రతతో ఉంది. నాడు తుడిచి పెట్టుకుపోయిన ప్రాంతంలోనే నేడు బస్టాండ్, ఇతర భవనాలు నిర్మించారు. అడవుల్ని రక్షించాలని, భవనాల నిర్మాణాలు నియంత్రించాలనే శాస్త్రవేత్తల హెచ్చరికలు పట్టించుకునే నాధుడే లేడు. ఎందుకంటే రాజకీయులకు పర్యావరణ పరిరక్షణకన్నా, కార్పొరేట్ల, బిల్డర్ల లాభాలే ముఖ్యం. వారి దృష్టిలో నదులు, అడవులు, రియల్ ఎస్టేట్ నిర్మాణానికి పనికొచ్చే సాధనాలు. ఉపద్రవం జరిగిన తర్వాత బుల్‌డోజర్లు, హెలికాప్టర్లు వస్తాయి. అసలు జరుగకుండా చూసే ప్లానింగ్, స్లోప్ మ్యాపింగ్, మొత్తం సమా జాన్ని సన్నద్ధం చేసుకోవడం లాంటి వాటికి నిధుల లేమి వెంటాడుతోంది. రాజకీయ సంకల్పం అసలు కనపడడంలేదు. దీనికి పరిష్కారం కనుగొనడమంటే అభివృద్ధిని అడ్డుకోవడం కాదు. మనం కోరుకునే అభివృద్ధి ఏ విధమైంది? అది ఎవరికి లబ్ధిచేకూర్చాలి? ఇవి కీలక ప్రశ్నలు. చర్చ దీన్నుండి పక్కదారి పట్టకూడదు. అసలు స్థానిక ప్రజల కేంద్రంగా ప్లానింగ్ జరగాలి. వారి సాంప్రదాయబద్ధమైన విజ్ఞానాన్ని ఆధునిక శాస్త్ర విజ్ఞానంతో సమ్మిళితం చేసి ఆచరణాత్మకమైన పరిష్కారాలు కనుగొనాలి. ఇదంతా జరగాలంటే నిర్ణయాలు కింది స్థాయి ప్రజా సమూహాలు, శాస్త్రవేత్తలు, పౌర సమాజ బృందాలు కలిసి పనిచేసే ఏర్పాట్లుండాలి. అపుడు ప్రమాదాన్ని పసిగట్టగలుగుతారు. సుస్థిరాభివృద్ధికి ప్రణాళికలు రచించి అటు ప్రజల్ని, ఇటు పర్యావరణాన్ని కాపాడగలుగుతారు. అభివృద్ధి అనేది పైనుండి కిందికి రుద్దేదికాదు. ప్రజలతో, స్థానిక వాస్తవాలతో సంబంధం లేకుండా ఉండరాదు.కొండచరియలు విరిగి పడటం, ఉధృతమైన వరదల రూపంలో హిమాలయాలు మనతో మాట్లాడుతూనే ఉన్నాయి. ఇవన్నీ దేవుడి చర్యలు కాదని శాస్త్రవిజ్ఞానం చెప్తూనే ఉంది. వాతావరణ విధ్వంసం, రాజకీయ నిర్లక్ష్యం, కార్పొరేట్ దురాశవల్లనే ఈ పరిస్థితి దాపురించింది.

# బెల్లంపల్లి నియోజకవర్గంలో పేదల సంక్షేమ కార్యక్రమాలు





ఎమ్మెల్యే వినోద్


**బెల్లంపల్లి,సెప్టెంబర్27(సూర్యరేఖ)**బెల్లంపల్లి నియోజకవర్గంలో పేదలకు అండగా నిలుస్తూ సంక్షేమ పథకాల ద్వారా పేదింటి ఆడపడుచులకు భరోసా కల్పించే శనివారం శిబిర కార్యాలయంలో 77మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం రూ.77,08, 932 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి తహసీల్దార్ ఎల్. కృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల ప్రభుత్వం పేదలకు అండగా నిలిచి వారి కష్టసుఖాల్లో తోడ్పడటమే ముఖ్యధ్యేయం,పేదింటి ఆడపడుచుల వివాహాలకు కల్యాణలక్ష్మి షాదీము బారక్ పథకాలు వెన్నంటి నిలుస్తాయన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని" తెలిపారు.పేదల ఆర్థికాభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని ప్రతి ఇంటికి సేవల ముద్ర పడేలా శ్రమిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు లబ్ధిదారులు,మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రత్యేకంగా ఓబిసి ఉపాధ్యక్షుడు బండి ప్రభాకర్,సంక్షేమ యజ్ఞాన్ని ప్రశంసిస్తూ పేదల కోసం నిరంతరం శ్రమిస్తున్న సేవలు చిరస్మరణీయమని తెలిపారు. పట్టణంలో ఈకార్యక్రమం పండుగ వాతావరణాన్ని సృష్టించగా లబ్ధిదారుల కుటుంబాలు ఆనందభాష్పాలు కార్చాయి.


# ఆటో స్టాండ్ సమస్యలపై వెంటనే స్పందించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**బెల్లంపల్లి,సెప్టెంబర్27(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణం నుండి మంచిర్యాల సహా వివిధ మండలాలకు వెళ్ళే ఆటో డ్రైవర్ల ఆటో స్టాండ్ సమస్యలపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,కు ఆటో యూనియన్ల నాయకులు వినతిపత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు మంద రవికుమార్,రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ ప్రణాళిక కమిటీ చైర్మన్ గాజుల ముఖేష్ ఆదేశాల మేరకు రాష్ట్ర జేఏసీ ఉపప్రధాన కార్యదర్శి బొగుడాల సాయిలు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి అబీబ్ సమన్వయం చేశారు.మంత్రి వెంటనే స్పందించి మంచిర్యాల్ జిల్లా కలెక్టర్,బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశాడు.మున్సిపల్ కమిషనర్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చాడు.బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డంవినోద్ వెంకటస్వామి ఆటో స్టాండ్ స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశాడు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల్ జిల్లా ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్,జేఏసీ ఉపాధ్యక్షుడు జోడి తిరుపతి కన్నెపల్లి మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు పందిర్ల అంజన్న,వెంకటాపూర్ ఉపాధ్యక్షుడు వెంకటేష్,పోలంపల్లి ఉపాధ్యక్షుడు రమేష్ జంగాపూర్ మాజీ అధ్యక్షుడు కాళ్ల సురేష్ పాల్గొన్నారు.ఆటో డ్రైవర్ల సమస్యలపై వెంటనే చర్యలు ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, స్పందించిన ఎమ్మెల్యే గడ్డంవినోద్ వెంకటస్వామికి ఆటో డ్రైవర్ల వర్కర్స్ యూనియన్ మంచిర్యాల్ జిల్లా జేఏసీ అభినందన తెలిపింది.

# టీఎంఆర్ఈఐఎస్ కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి హామీ ఇచ్చిన టీఎంఆర్ఈఐఎస్ కార్యదర్శి బి.షఫీఉల్లా





**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** నాంపల్లి ప్రాంతంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ పరిధిలో అవుట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లు,డిప్యూటీ వార్డెన్స్ తమ ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మైనారిటీ అవుట్సోర్సింగ్ నాన్-టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ రాజమ్మద్ బృందం ప్రతినిధులు టీఎంఆర్ఈఐఎస్ కార్యదర్శి బి.షఫీఉల్లాను మర్యాదపూర్వకంగా కలసి ప్రధాన డిమాండ్లు తెలుపుతూ... ఉద్యోగ భద్రత అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని సమాన వేతనం,సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సమ్మర్ సెలవుల వేతనాలు,వేసవి సెలవుల కాలానికి వేతనాలను ఎటువంటి కోతలు లేకుండా పూర్తి స్థాయిలో చెల్లించాలని,సకాలంలో చెల్లింపు,ప్రతి నెల జీతాలను తప్పనిసరిగా 5వ తేదీలోపు విడుదల చేయాలని వార్షిక ఇంక్రిమెంట్,సీనియర్ అసిస్టెంట్లు మరియు డిప్యూటీ వార్డెన్స్ కు ఏటా రూ.1000 వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు.అసోసియేషన్ సమర్పించిన వినతిపత్రంపై కార్యదర్శి బి.షఫీఉల్లా సానుకూలంగా స్పందించారని ఉద్యోగుల సమస్యలను పరిగణంలోకి తీసుకోని వాటి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని,కార్యదర్శి హామీకి బృందం పక్షాన ధన్యవాదాలు తెలిపామన్నారు.కార్యదర్శి బి.షఫీఉల్లా నాయకత్వంలో గురుకులల అభివృద్ధి విద్యార్థుల ఉన్నతి,పాఠశాలల్లో మెరుగైన పరిరక్షణ సేవలు జరుగుతున్నాయని ఆశించి మహమ్మద్ రాజమ్మద్ అభినందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సుల్తానా షాహిన్,ఎం.డి.యాకూబ్ పాషా,సెక్రటరీ రేష్మ మహమ్మద్ ఇస్మాయిల్ మహమ్మద్ అక్రమ్ రఫీ యొద్దీన్,ఇస్మత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మహమ్మద్ రాజమ్మద్ ఉద్యోగుల

## నవోదయనగర్ లో ఘనంగా మాత జాగరణ, అమ్మవారి సేవలో నవోదయనగర్ యూత్ అస్సోసియేషన్ పాలకమండలి..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ గంగపుత్ర నవోదయనగర్ లో నవోదయనగర్ యూత్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో దసరా నవరాత్రులను పురస్కరించుకొని దుర్గామాత మండపంలో జరిగిన పూజా కార్యక్రమంలో స్థానికులు భారీ సంఖ్యలో కుటుంబ సమేతంగా పాల్గోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దుర్గామాత మండపంలో నిర్వహించిన మాతా జాగరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి ఠాగూర్ యోగిరాజ్ సింగ్,అతిధులుగా సబ్జీ మండి గంగపుత్ర సంఘం అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్,నాయకులు,సాంగ సేవకులు గుడుమని చంద్రకాంత్ ఆకాశ్ సింగ్,జె.వెంకటేష్ యాదవ్,శివ యాదవ్,క్రాంతి లాల్ ముచ్చింతల సత్యనారాయణ లక్ష్మీనారాయణ సాయికిరణ్ ఆదోని సంతోష్ తదితరులు అమ్మవారి సేవలో పాల్గొన్నారు.భక్తులకు తీర్థప్రసాద గావించిన నవోదయ నగర్ యూత్ అస్సోసియేషన్ పాలకమండలి ఆనందేసి శ్రీనివాస్,కొంకటి రాజు,గుర్రం శ్రీనివాస్,గుర్రం శివశంకర్,తదితరులు అతిధులను మర్యాద పూర్వకంగా శాలువాలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు.

## పలు అమ్మవారి మండపాలను సందర్శించిన ఠాకూర్ జీవన్ సింగ్ ప్రత్యేక పూజలు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 27(సూర్యరేఖ)**కార్వాన్ నియోజకవర్గంలోని అమ్మవారి మండపాలైన సాయినగర్లోని శ్రీజెట్పురి మైసమ్మ,నాగదేవత ఆలయంలోని శ్రీభవానీ మండపాలను బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో నేతలు వి.గంగాధర్,రాము,మోహన్,అరవింద్,రోహిత్, కిషోర్,నాని తదితరులు వేడుకలకు హాజరై అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.


## నిబద్ధత కలిగిన నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్

తొలితరం ఉద్యమకారుడికి ఘనంగా నివాళులు.. కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్,డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కార్పొరేటర్ గీతాప్రవీణ్ మాట్లాడుతూ...ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమం తొలితరం ఉద్యమకారులు, క్విట్ ఇండియా పోరాటం,గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన స్వతంత్ర సమరయోధులు నిబద్ధత కలిగిన రాజకీయవేత మాజీ మంత్రి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,రామాంజనేయులు, అడ్వకేట్ పవన్,శ్యామ్,బంటి,తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుగుట్ట శ్రీదుర్గా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఘనంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



ఆరవ రోజు శ్రీలలిత త్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీదుర్గా పరమేశ్వరి





**ఉప్పల్,సెప్టెంబర్27 (సూర్యరేఖ)** ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ ప్రక్కన ఉన్నా వెలుగుగుట్ట దేవాలయంలో శ్రీదుర్గా పరమేశ్వరి అమ్మవారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఆరవ రోజు శ్రీదుర్గా పరమేశ్వరి అమ్మవారు శ్రీలలిత త్రిపుర సుందరిదేవి అలంకారంలో అత్యంత కన్నుల పండుగగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం దుర్గాసూక్తము శ్రీసూక్తంతో మహాభిషేకం, మహాలక్ష్మీ అలంకారం సుహాసినిలచే కుంకుమార్చన 16రకాల హారతులు,మహా మంగళహారతి మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల మధ్య కన్నుల పండుగ జరిగింది. తదనంతరము చండీ హెూమం,పేద పండితులచే నిర్వహించడం జరిగింది. మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. అలాగే సాయంత్రం 6 గంటలకు తులసీదళాలతో శ్రీచక్రానికి అర్చన జరిగినది. తదనంతరం మహా మంగళహారతి తీర్థప్రసాద వితరణ ఎనిమిది గంటలకు ఊంజల్ సేవ దేవాలయ అర్చక సిబ్బందిచే నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాలకు దేవాలయ అర్చక సిబ్బందితోపాటు దేవాలయ కార్యనిర్వాహణాధికారి కమిటీ సభ్యులు రఘు, మురళీకృష్ణ,శ్రీకాంత్ రెడ్డి, దాతలు విజయ్ కుమార్ సురేష్ బాబు రాజకుమార్ పాండే,గొరిగే మల్లేష్ (ఏ.జి.పి) దంపతులు, మంజుల లక్ష్మి కవిత, సునీత, విశేషమైన భక్తులు నడుమున శనివారం కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. ఆదివారం అమ్మ వారు మహా చండి అలంకారంలో దర్శనం ఇవ్వనున్నారు.

# కొండా లక్ష్మణ్ అంకితభావమే నేటి యువతకు ఆదర్శం





ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్

**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చిరకాల స్వప్నాన్ని సాధించడంలో శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ నాయకత్వం కీలక పాత్ర పోషించిన మార్గదర్శకులని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అభివర్ణించారు. శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం (స్కల్హు) విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగిన కొండా లక్ష్మణ్ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. బాపూజీ అంకితభావం నుండి ప్రేరణ పొంది సమాజ శ్రేయస్సు కోసం నిస్వార్థంగా పనిచేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ డి. రాజిరెడ్డి మాట్లాడుతూ.. బాపూజీ అవిశ్రాంత పోరాటం మరియు దార్శనికత అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనమైన నివాళులు అర్పించారు. బాపూజీ వ్యవసాయ అభివృద్ధి సామాజిక న్యాయం అనే తత్వశాస్త్రంలో లోతుగా పాతుకుపోయిన రైతులను శక్తివంతం చేసే ఉద్యాన విద్య,పరిశోధన, విస్తరణ సేవలను ముందుకు తీసుకెళ్లడానికి విశ్వవిద్యాలయం నిబద్ధతతో ఉందని ఆయన పునరుద్ఘాటించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును వర్సిటీకి పెట్టడం చాలా ఆనందదాయకమని, తెలంగాణ ఉద్యాన రంగాన్ని పెంపొందించడానికి, రైతులకు సహాయం చేయడానికి ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి చేస్తుందని ఆయన అన్నారు. శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం (స్కల్హు) స్వాతంత్ర్య సమరయోధుడు,దార్శనిక నాయకుడు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మహెూన్నత వ్యక్తి అయిన శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని 2025 సెప్టెంబర్ 27న ములుగులోని విశ్వవిద్యాలయ పరిపాలనా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను వివరించారు. ఆయన ప్రారంభ జీవితం సవాళ్లు మరియు సమాజానికి చేసిన విశేష సేవలను ఆయన హైలైట్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఏ. భగవాన్, డీన్ డాక్టర్ జె. చీనా డాక్టర్ టి.సురేష్ కుమార్,డాక్టర్ ఎన్.శ్రీనివాసన్,డాక్టర్ ఎం.రాజశేఖర్, విశ్వవిద్యాలయ అధికారులు బోధన బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 27(సూర్యరేఖ)** ప్రముఖ స్వతంత్ర సమరయోధులు తెలంగాణ తొలి దశ మలి దశ ఉద్యమకారుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకొని జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ శ్రీఅంబటి శ్రీనివాస్ అధ్యక్షతన,కార్వాన్ పద్మశాలి సంఘం సంయుక్తంగా శనివారం శారదానగర్ కాలనీ సర్కిల్ వద్ద జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు ఘనంగా అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జి ఠాకురు జీవన్ సింగ్,అతిథులుగా కార్వాన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ముత్యాల భాస్కర్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని,నిబద్ధత కలిగిన నాయకుడిగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తెలంగాణ కోసం పోరాడిన గొప్ప వ్యక్తిగా కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉత్తర పల్లి కృష్ణ సలహాదారులు జూలూరి మోహన్ ప్ర.కార్యదర్శి గోపాల్,కోశాధికారి పల్లె పాండు సభ్యులు నారాణి కృష్ణ,చిత్రాల చంద్రశేఖర్,బొల్లు యాదగిరి తెలంగాణ పద్మశాలి యువజన సంఘం కోశాధికారి ముదిగొండ నర్సింగ్ ఉపాధ్యక్షులు అంబటి సంతోష్, కార్యదర్శులు బిజ్జ విజయకుమార్,దాసరి మధుసూదన్,కర్చర్ల రామ్ కుమార్,తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## నాచారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ హెచ్ఓ ధనుంజయ,ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**ఉప్పల్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** నాచారం పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్( ఎస్ హెచ్ఓ)గా పదవి బాధ్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్ ధనుంజయని శనివారం నాచారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్ కు తరలివెళ్లి ఇన్స్పెక్టర్ ధనుంజయకి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,కట్ట బుచ్చన్నగౌడ్,విట్టల్ యాదవ్,దాసరి కర్ణ, రామచందర్,భూపాల్ రెడ్డి,టేకి రాజశేఖర్,మక్బూల్, చంద్రశేఖర్ సుగుణాకర్,వాసు,రోహిత్,నరసింహ, యూసుఫ్,మల్లికార్జున్ గౌడ్,లడ్డు జయరాజ్, బాలరాజ్,ఈశ్వర్,కిట్టు,హరీష్,ఫైజ్ గ్యాస్ ఉద్దీన్, సంతోష్ కోటి,ముధసీర్,నాని,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం..



**నారాయణపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)** స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు. జిల్లా వెనుక బడిన తరగతులశాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజ వాణిహాల్ లో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిబద్ధత కలిగిననాయకుడిగా వెను కబడిన వర్గాల అభ్యున్నతేధ్యేయంగా తెలంగాణ కోసం పోరాడినగొప్ప వ్యక్తిగా కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో జయసుధ,వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి ఖలీల్,వసతి గృహ వార్డెన్లు, కలెక్టరేట్ ఉద్యోగులు,బీసీ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది,బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో భారీ వర్షం..

కారముంగి గౌడ్గం జన్వాదలో నీటిలో మునిగిన పంటలు..





**నాగల్ గిద్ద,సెప్టెంబర్27 (సూర్యరేఖ)** నాగల్ గిద్ద మండలం గౌడ్గం జన్వాడ శివారులో సోయాబీన్ పంటలు నీటిలో మునిగాయి. రైతు గుర్నాథ్ నాగల్ గిద్ద మండలం కారముంగిలో భారీ వర్షానికి మంజీర పరివాహక ప్రాంతం నిండుకుండల ప్రవహిస్తుంది. మండల పరిధిలోని శుక్రవారం కురిసిన భారీ వర్షం గౌడ్గం జన్వాడ కారముంగి ఔదత్పూర్ షాపూర్ మొర్గి,గుందేగావ్,మైనెల్లి,తదితర గ్రామాల్లో భారీగా పత్తి స్వయబిన్ పంటలు నీటిలో మునిగాయి గౌడ్గం జన్వాడ శివారులో 150 ఎకరాల్లో సోయాబీన్ పత్తి పంటలు నీటిలో మునగగా..కారం ముంగి. శివారులో సుమారు 350 ఎకరాల్లో భారీగా పంట నీటిలో మునిగిపోయింది దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## 33వ వార్డు ప్రజలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మిచెక్కులు పంపిణీ..

ప్రజల సంక్షేమానికి ఎమ్మెల్యే అపార శ్రద్ధ ప్రతిఫలించింది.



**బెల్లంపల్లి,సెప్టెంబర్27(సూర్యరేఖ )** బెల్లంపల్లి 33వ వార్డులో సీఎం ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆదేశాలను ప్రతిబింబిస్తూ స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోట మధు.చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో బండి రాము, మహమ్మద్ ఎజాస్ ముఖ్యంగా పాల్గొన్నారు. స్థానికులు, గ్రామస్తులు చురుకుగా హాజరై తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..




**నిజాంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ఆదివారం అరుణోదయ సంస్కృతిక కళాకారుల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైనటువంటి బతుకమ్మ పండుగ సందర్భంగా బహుజనుల బతుకమ్మ కార్యక్రమం చేపడుతున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శనివారం మండల కేంద్రంలో కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోనాల స్వామి,సూరంపల్లి మహేందర్,లు మాట్లాడుతూ...ఉమ్మడి మెదక్ జిల్లా నిజాంపేట మండలం కల్వకుంటలో బహుజన బతుకమ్మ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరుణోదయ సంస్కృతిక అధ్యక్షురాలు విమలక్క హాజరవుతున్నారని మహిళలు,ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు గడ్డం మహేష్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు మురళి,ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్,కొమ్మట సుధాకర్ బాబు లింగం బ్యాగరి చంద్రం,జీడి నాగరాజుగౌడ్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గా యూత్ ఆధ్వర్యంలో చండీ హెూమం..





**నిజాంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)**మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శనివారం శ్రీదుర్గా యూత్ అసోసియేషన్ 16వ వార్షికోత్సవం సందర్భంగా చండీ హెూమ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పురోహితులు విశ్వేశ్వర మాట్లాడుతూ...దుర్గా యూత్ అసోసియేషన్ వారి 16వ వార్షికోత్సవంలో భాగంగా చండీ హెూమ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధి కురిసి రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని చండి హెూమం కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు,మాజీ సొసైటీ చైర్మన్ దేశెట్టిలింగం, దొంతరతమైన దుర్గయ్య,గుమ్మల భీమయ్య మెట్టు లింగం,కోమ్మటి రాములు,మైసయ్య,స్వామి,కిషన్, చంద్రం నర్సింలు స్వామి,దుర్గభవాని యూత్ సభ్యులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు బేస్మెంట్ పూర్తయిన డబ్బులు పడని వైనం..




**నిజాంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన తిరునహరి పద్మ,కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో చక చకా ఇల్లు నిర్మాణ పనులు ప్రారంభించి బేస్మెంట్ పూర్తి చేసుకుని మూడు నెలలు అవుతున్న ఆమె ఖాతాలో డబ్బులు జమ కాలేదని బాధితురాలు ఆవేదన చెందుతుంది. ఆమెతో పాటు ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన వారికి బేస్మెంట్ పూర్తి చేసుకుని స్లాబ్ లెవల్ వరకుగోడలు నిర్మాణ పనులు ప్రారంభించుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వం మొదటి విడతగా బేస్మెంట్ పూర్తి చేసుకున్న వారికి వారి ఖాతాలోని లక్ష రూపాయలు జమ చేస్తామని చెప్పిన అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో తెలియని పరిస్థితిలో ఉన్నామని బాధితురాలు ఆందోళన చెందుతుంది. ఇల్లు లేక కిరాయి ఇంట్లో గత 20 సంవత్సరాలుగా జీవనం కొనసాగిస్తున్న మాకు సొంత ఇంటి కల నెరవేర్చు కుందామంటే అధికారులు మాత్రం పట్టించుకున్న పాపనా పోలేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి మాకు ఈ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా మా ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకొని సొంతింటి కల నెరవేర్చాలని అధికారులకు కోరారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ..

వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి




**నిజాంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)** మండల కేంద్రంతో పాటు రజాక్ పల్లి గ్రామాలకు సంబంధించి రెండు లారీల యూరియా సుమారు 1080 బస్తాలు రావడంతో రద్దీ లేకుండా రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా అందించామని వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి తెలిపారు. వరి పంటకు చివరి దశలో ఉన్నందున యూరియా మోతాదులో చల్లుకోవాలన్నారు. ఈ యాసంగి పంటలకు గాను యూరియా కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని,రైతులకు సకాలంలో యూరియా అందించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓలు శోభారాణి, గోపాల్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దాండియా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సినీ డైరెక్టర్ నక్కిన త్రినాథరావు



**ఉప్పల్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** ఉప్పల్ ఎన్ఎస్ఎల్ అపార్ట్మెంట్ లో డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన దాండియా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ డైరెక్టర్ నక్కిన త్రినాథరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దాండియా ఆడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీ డైరెక్టర్ నక్కిన త్రినాథరావు మాట్లాడుతూ...నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దాండియా-గర్భానృత్యాల హెూరులో నగరవాసులు మునిగితేలనున్నారని ఇప్పటికే పలు ప్రముఖ డీజేలు,ఫుడ్ స్టాల్స్‌పాటుఫ్లీ మార్కెట్స్ నిర్వహణకు ఏర్పాట్లు చకచకా సాగిపోతున్నాయని, సంప్రదాయం తో పాటు ఆధునికతనూ కలగలిపి డిజైన్ చేస్తున్న ఈవెంట్స్ సకుటుంబ సపరివార సమేతంగా అలరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రవికుమార్,వెంకటరెడ్డి,ఎన్ఎస్ఎల్ వాసులు రవి హరిప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు..

కొల్చారం ఎంపీడీవో



**కొల్చారం,సెప్టెంబర్27(సూర్యరేఖ)** మెదక్ జిల్లాలోని కొల్చారం మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ఖరారు చేసినట్లు ఎంపీడీవో రఫిక్ ఉన్నిసాబేగం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం 21 గ్రామపంచాయతీల పరిధిలోని 192 వార్డు సభ్యుల రిజర్వేషన్ అన్ని పార్టీల సమక్షంలో నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మహిళల రిజర్వేషన్ ఖరారు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రాకేష్ గౌడ్,ఆయా పార్టీల నాయకులు దయాకర్ గౌడ్,శేఖర్,రాజాగౌడ్, మహేశ్వర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,గోవర్ధన్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాలును అభినందించిన హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింహారావు




**కామారెడ్డి,సెప్టెంబర్27(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలును హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింహారావు అభినందించి,సన్మానించడం జరిగింది. 18 సంవత్సరాల నుండి ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం,తలసేమియా వ్యాధితో బాధడుతున్న చిన్నారుల కోసం రెండు సంవత్సరాలలో ఐదువేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం,వ్యక్తిగతంగా 77 సార్లు రక్తదానం చేసినందుకు గాను అభినందించి సన్మానించడం జరిగింది. ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ హెచ్ విఆర్ఆర్ వరప్రసాద్,జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి నాగరాణి,సూపర్ఇండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి,లకు డాక్టర్ బాలు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలకు కాపాడడానికి మరింతగా కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్యపిడరేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలు సంయుక్తంగాకృషి చేస్తామని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేస్తున్న రక్తదాతలకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..




**నిజాంపేట,సెప్టెంబర్27(సూర్య రేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని ఇచ్చిన మాట హామీ ప్రకారం జీవో విడుదల చేయడంతో నిజాంపేట మండల కేంద్రంలో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి బాణసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో విడుదల చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు,లకు ధన్యవాదాలు తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోమ్మట బాబు,యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్,లింగం గౌడ్ వై.వెంకటేశం,బొమ్మెన మల్లేశం, సామల మహేష్,సుధాకర్,గరుగుల శ్రీనివాస్,లీడర్ ఎల్లం,మెట్టు వెంకట్,శ్రీనివాస్ నాయక్,సులేమాన్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..



**కామారెడ్డి,సెప్టెంబర్27(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొండ లక్ష్మణ్ బాపూజీ.జయంతి వేడుకలు ఘనంగా నిర్వాహచారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...కొండ లక్ష్మణ్ బాపూజీ నిజాం నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించిన మహనీయ నేత అని అన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించారని అని ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆయన చూపిన పోరాటపటిమ నేటితనానికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్,సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య నాగరాజు ఆజాద్,వినోద్,పవన్,జీవన్, శాంతయ్య,నరేష్,టిఎన్జిఓఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి,కార్యదర్శి నాగరాజు,బీసీ సంఘం నాయకులు పద్మశాలి సంఘం నాయకులు షేర్ల రాములు,అవధూత నరేందర్ ఘరి దాస్ శేఖర్,జిల్లా అధికారులు,పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలను దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలు,బస్తీల్లో దుర్గామాత అమ్మవారి మండపాలను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సందర్శించారు. అమ్మ వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. డివిజన్ లోని కళ్యాణ్ పురి,ఇందిరానగర్ కాలనీ,చిల్కానగర్ ట్రాలీ ఆటో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపాలలో ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో అన్నప్రసాధన వితరణ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,కోకొండ జగన్, రామాంజనేయులు బంటి,శ్యామ్,లు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిన దాబాను సీజ్ చేసిన అధికారులు..




**నిజాంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)**మండల పరిదిలోని కల్వకుంట గ్రామ శివారులో గల భవాని దాబా నందు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని మెదక్ ఆర్డీవో రమాదేవి ఉత్తర్వుల మేరకు శనివారం అట్టి దాబాను ఎస్సైరాజేష్,ఆర్ఐ ఇమాద్,లు కలిసి దాబా యజమానికి నోటీసులు అందజేసి దాబాను సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



**ఉప్పల్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీలలిత త్రిపుర సుందరి అవతార రూపంలో భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చారు.నాచారం డివిజన్ శ్రీమహంకాళి సహిత ఈశ్వరాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసన సభ్యులు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ తోపాటు డివిజన్ బిజెపి నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,చంద్రమౌళి, మోహన్ రెడ్డి,మల్కా ప్రకాష్,అభిషేక్ గౌడ్,రమేష్, ఉదయ్ రెడ్డి,వేణు గోపాల్,శేఖర్ గుప్త,వెంకటేష్, మూల వెంకటేష్ ఆనంద్ కుమార్,శ్రీనివాస్ యాదవ్, అనితరెడ్డి మంజుల వాణి,వరలక్ష్మి కళావతి లావణ్య పార్వతి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి.రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు కనువిందు చేస్తున్నాయి.పరిపాలన భవనం ఆవరణలో తొలుత విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య దంపతులు గౌరమ్మకి పూజలు నిర్వహించారు.తర్వాత బతుకమ్మ పాటలు పాడుతూ మహిళా ఉద్యోగులు, అధికారులు ఆడుతూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు కోలాటం ఆడుతూ బతుకమ్మ చుట్టు బొడ్డెమ్మ ఆడారు.ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతికి ప్రతీక,మన ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని ప్రొఫెసర్ జానయ్య కొనియాడారు.తీరొక్క పూలను అందంగా పేర్చి ఆటపాటలతో పూలనే పూజించే అపురూప వేడుక మన బతుకమ్మ పండగ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు,పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణంలో రావణాసుర వధను నిలిపివేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం..



**బెల్లంపల్ల,సెప్టెంబర్27(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో జరుగుతున్న రావణాసుర వధ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేయాలని ఉమ్మడి దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ...హిందూ ఉత్సవ కమిటీ పేరుతో బీజేపీ ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు వ్యాపారులు,రాజకీయ నాయకుల వద్ద అక్రమ వసూళ్లు చేస్తున్నారు అని ఆరోపించారు. ద్రావిడ చక్రవర్తి లంకాధిపతి దశగ్రీవుడైన రావణా సురుడిని దహనం చేయడం ద్వారా మా ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని,అదేవిధంగా వాయు కాలుష్యం, ధ్వని కాలుష్యం పెరిగి ప్రజారోగ్యానికి హాని కలుగుతోందని పేర్కొన్నారు. అన్నదమ్ముల్లా మతసామరస్యంతో పండగలు జరుపుకోవాలని, సంప్రదాయాలను కాపాడాలని కోరారు.ఇట్టి రావణాసుర వధకు అనుమతులు ఇవ్వకూడదని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి దళిత సంఘాల అధ్యక్షులు కుంభాల రాజేష్,చిలుక రాజనర్సు,ప్రధాన కార్యదర్శి గోమాస రాజం, సలహాదారులు ఉంద్రాల్ల మల్లయ్య బత్తుల రాజలింగు,ఉపాధ్యక్షులు ఆకునూరి రాజకుమార్, కామెర దుర్గయ్య కారేంగుల మల్లేష్,అంగూరి సుభాష్, కార్యదర్శులు ఏలుక ఆకాష్,కాలేపల్లి నవీన్ గౌరవ సభ్యులు పట్నం చక్రధర్, పాముల రాజలింగు,నంది కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల రాష్ట్రాన్ని అప్పజెప్పారు

**సరిదిద్దడంలో కొంత ఆలస్యం జరగవచ్చు..**
**అనవసరంగా బీఆర్ఎస్ అర్థం లేని ఆరోపణలు..**
**అప్పుల కార్డు బయటకు వస్తే అసలు కథ తెలుస్తుంది..**
**టిపిసిసి టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్**



**రామయంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం 8 సంవత్సరాల పాటు విచ్చలవిడిగా దోసుకున్నారని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ ఆరోపించారు.రాష్ట్రంలో అన్ని వనరులు దోచుకొని అప్పులతో కూడిన రాష్ట్రాన్ని తయారుచేసి అప్పగించారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులను తీర్చడంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని సందర్భాల్లో సంక్షేమ పథకాల విషయంలో ఆలస్యం జరగవచ్చు అని,అందుకు గత ప్రభుత్వం చేసిన తప్పిదమే కారణమన్నారు. రాష్ట్రాన్ని ఇష్టం వచ్చినట్లు దోచుకొని భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంతోపాటు ప్రజలు ఇబ్బందులు పడే విధంగా రాష్ట్రాన్ని ఇరకాటంలో పడేసిన పాపం బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగులుతుందన్నారు.

## కార్వాన్ ధార్మిక్ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా మాతా జాగరణ..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** కార్వాన్ ధార్మిక్ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నుండి శనివారం తెల్లవారు జాము వరకు మాతావైష్ణవి దేవి విశాల జాగరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.భారీ వర్షాల కారణంగా ఉత్సవ్ సమితి తరపున జాగరణ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్నీ ఏర్పాట్లు చేశారు.ఈ సంవత్సరం జాగరణ కార్యక్రమాన్ని శ్రీసునంద,టింకు దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మదన్ జాదవ్,ప్రేమ్ కుమార్ యాదవ్,జైహింద్,పంబి శ్రీనివాస్ నాయి,గోవింద్ చారీ,జింక కృష్ణ ముదిరాజ్,మురళి కృష్ణ గౌడ్,గోవర్ధన్,నరేందర్ మహాజన్,మహేష్ ముదిరాజ,దీపక్ రాజ్ జవహర్ కామ్లేకర్,అంతారం రాజు సాయినాథ్ అమిత్ కుమార్ జ్ఞానేశ్వర్ మనోహర్ వేణునాయి శంకర్ పద్మశాలి,శ్యామ్ లింగం,తదితరులు పాల్గొన్నారు.

# సంస్కార భారతి మాతృశక్తి విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు




**కామారెడ్డి,సెప్టెంబర్27(సూర్యరేఖ)** సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్న మహిళలు మన జాతి సంపదగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో నిర్వహించిన పాటల పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ సాంప్రదాయాలను గుర్తు చేసుకొని సంతోషించారు.ఈ సందర్భంగా పాటల పోటీలలో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న సంస్కార భారతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి. సమ్మిరెడ్డి మహిళలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాతూరి సత్య ప్రసాద్,మాతృశక్తి కన్వీనర్ నాగపురి ప్రసన్న,రాజు ఉపాధ్యక్షులు చిన్న సిద్ధిరాములు,ఇతర సంస్కార భారతి కార్యకర్తలు,6 వార్డు సరంపల్లి మాజీ కాన్సిలర్ ఆకుల రూపరవికుమార్,వీడిసి అధ్యక్షులు ఎం. సిద్ధిరాములు కె.శాంరావు ములక శ్రీనివాస్,ఏ. భాస్కర్ ఎం.దయాకర్ జి.రమేష్ జి.స్వామి,బి. అనిల్,కె.రాజారాం పి.రాజయ్య తదితరులు పాల్గొనారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్,ను సందర్శించిన డాక్టర్. శివదయాల్



**రామయంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)**రామాయంపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్,ను శనివారం డిసిహెచ్ఎస్ మెదక్ డాక్టర్.శివదయాళ్ సందర్శించారు.ఈ సందర్భంగా డా.శివదయాళ్ స్వస్త్ నారీ స్వస్థక్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు వార్డుల వారీగా కలియ తిరిగి రోగులను వారి ఆరోగ్య పరిస్థితిని ఆయన పరిశీలించారు.ఆస్పత్రి డాక్టర్లు రోగులకు వైద్యం ఎలా అందిస్తున్నారన్న విషయంలో ఆయన రోగులను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో నిరుపేద రోగులకు 24 గంటలు వైద్యం అందించే దిశగానే డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది పనిచేయాలని ఆయన సూచించారు.ఆయన వెంట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ లింబాద్రి ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తా

## గతంలో రామాయంపేటను పాలకులు పట్టించుకోలేదు..

## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా..

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





**రామాయంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)** మెదక్ నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడు కృషి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.శనివారం రామాయంపేటలో నూతనంగా రూ. 1.20 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మెదక్ నియోజకవర్గం ఎల్లప్పుడు అభివృద్ధిలో ముందు ఉంచుతానని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు.ఇందులో భాగంగా రామయంపేట పట్టణ,మండల ప్రజలకు ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తున్నానని అన్నారు. గత పాలకులు ఎప్పుడూ కూడా రామాయంపేట అభివృద్ధి గురించి పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. బతుకమ్మ పండుగ వస్తే కేవలం తూతూ మంత్రంగా రెండు మూడు లైట్లు మాత్రమే వేసేవారని కానీ తాము పండగ కాకుండా ఎప్పుడు రాత్రిపూట చీకటి కనిపించకుండా అద్భుతంగా వీధి దీపాలు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన18నెలల్లోనే ఎంతో అద్భుతమైన పాలన అందిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా మెదక్ నియోజకవర్గంలో పాటు రామాయంపేట పట్టణ మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రామాయంపేటకు వచ్చిన మైనంపల్లి రోహిత్ రావుకు స్థానిక నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిటిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతారావు,సరాప్ యాదగిరి,మాజీ కౌన్సిలర్లు దేమే యాదగిరి సుందర్ సింగ్ రమేష్ రెడ్డి, కంభంపాటి విప్లవ కుమార్ నాగులు డాకి స్వామి, చిలుక గంగాధర్ అల్లాడి వెంకటి,చింతల స్వామి, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ఉద్యాన రంగ అభివృద్ధికి పాటుపడదాం







**మొజెర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని,ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఉద్యాన కళాశాల ప్రాంగణంలోని శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఉద్యాన విశ్వవిద్యాలయా నికి శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ నామకరణం చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు.నిజాం నవాబుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా,భారతదేశ స్వాతంత్ర్య పోరాటం,క్విట్ ఇండియా,నాన్ ముల్కీ ఉద్యమం మరియు తెలంగాణ ఆందోళనలో కీలక పాత్ర పోషించడంలో శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన గొప్ప కృషిని డాక్టర్ పి.సైదయ్య గుర్తు చేసుకున్నారు. శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్.పూర్ణిమ మిశ్రా అసోసియేట్ ప్రొఫెసర్,డాక్టర్ షహనాష్, అసోసియేట్ ప్రొఫెసర్,డాక్టర్ పి.గౌతమి, అసిస్టెంట్ ప్రొఫెసర్,డాక్టర్ జి.విద్య అసిస్టెంట్ ప్రొఫెసర్,మిస్టర్ కె.భాస్కర్,అసిస్టెంట్ ప్రొఫెసర్ బోధనేతర సిబ్బంది జి.నరేందర్ జూనియర్ అసిస్టెంట్ అబ్రహం జూనియర్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ మహేష్,మరియు విద్యార్థి, విద్యార్థినిలు పాల్గొన్నారు

# మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న గంప గోవర్ధన్

**కైలాస్ శ్రీనివాసరరావు**

**కామారెడ్డి,సెప్టెంబర్27(సూర్యరేఖ)** మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారనికామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరరావు విమర్శించారు.రాజకీయాలపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. శనివారం కామారెడ్డి నియోజకవర్గంలో విలేకరుల సమస్య ఏర్పాటు చేసి మాజీ ఎమ్మెల్యేపై ఆయన విరుచుకపడ్డారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరరావు మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే హక్కు గంప గోవర్ధన్ కు లేదన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు. నియోజకవర్గానికి 10 ఇండ్లు,ఫీజు రియంబర్స్మెంట్ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో 65 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని పేదలకు సన్న బియ్యం నియోజకవర్గానికి 3500 పేదలకు ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించే అవకాశం ఇవ్వకుండా పాలన అందిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో దోపిడి తప్ప.. అభివృద్ధి జరగలేదని కైలాస్ శ్రీనివాసరరావు ఆరోపించారు. కెసిఆర్ కుటుంబం మొత్తం రాష్ట్రాన్ని దోచుకుంటే,



ఎమ్మెల్యేలంతా నియోజకవర్గాలను దోచుకున్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కానీవిని ఎరుగని రీతిలో గెలిచి సత్తా చాటుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పండ్ల రాజు,కారంగుల అశోక్ రెడ్డి,ఐరేని సందీప్,గోనే శీను,గుడుగుల శీను, పంపరి లక్ష్మణ్,షేరు అంజద్,లడ్డు,సత్యం,జమీల్, సర్వర్,తదితరులు పాల్గొన్నారు

## ముందస్తు బతుకమ్మ వేడుకలు..



**రామకృష్ణాపూర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి లోని ఎ-జోన్ సివిక్ కాంట్రాక్ట్ మహిళా కార్మికులు శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి,బతుకమ్మ పాటలు,కోలాటం దాండియా నృత్యాలతో మహిళలు సందడి చేశారు.అనంతరం బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేశారు.

## బెల్లంపల్లి చైర్మన్ పదవి బీసీలకే కేటాయించాలి..



**బెల్లంపల్లి,సెప్టెంబర్27(సూర్యరేఖ )** బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని ఈసారి బీసీలకే కేటాయించాలని,ప్రజలు ప్రత్యక్షంగా ఓటు వేస్తే మేలు జరుగుతుందని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ ప్రతినిధి శ్రీనివాస్ తెలిపారు.ఆయన మాజీ కౌన్సిలర్ మధుతో కలిసి మున్సిపల్ కమిషనర్ రమేశ్ కు వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం బెల్లంపల్లిలో 42 శాతం బీసీ రిజర్వేషన్ ఉన్నందున చైర్మన్ పదవిని బీసీలకే కేటాయించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.ప్రజలు బండి ప్రభాకర్ యాదవ్‌ను చైర్మన్ గా నియమిస్తే బెల్లంపల్లికి న్యాయం జరిగేలా అవుతుందని భావిస్తున్నారు. బండి ప్రభాకర్ మహా నాయకుడు,ప్రజా నాయకుడు, అన్ని వర్గాలకు సమాన న్యాయం చేసే వ్యక్తిగా ఈ తరంలో బెల్లంపల్లిలో అత్యంత బలమైన నాయకుడిగా నిలిచాడు.ఆయన చైర్మన్ గా గెలుస్తే, ప్రతి వర్గానికి సమానమైన అభివృద్ధి,సౌకర్యాలు అందుతాయని ప్రజలు విశ్వసిస్తున్నారు.అదే విధంగా,8వ వార్డు (కాంట్రాక్టర్ బస్తీ) కౌన్సిలర్ స్థానాన్ని జనరల్ వర్గానికి కేటాయించేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళాలని వారు సూచించారు.ప్రజలు,బండి ప్రభాకర్ లాంటి సచ్చనేతని చైర్మన్ గా చూడటం ద్వారా బెల్లంపల్లిలో నిజమైన మార్పు రాబడుతుందని ఆశిస్తున్నారు.

## రాష్ట్రంలో 23 మంది ఐపీఎస్‌లు బదిలీ.. హైదరాబాద్ సీపీగా సజ్జనార్



**హైదరాబాద్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** రాష్ట్రంలో 23 మంది ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్‌గా వీసీ సజ్జనార్ నియామకం అయ్యారు.ప్రస్తుతం సీపీగా కొనసాగుతున్న సీవీ ఆనంద్..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు. ప్రస్తుతం సజ్జనార్ ఆర్టీసీ ఎండీగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.తాజాగా బదిలీల్లో భాగంగా ఆర్టీసీ ఎండీ పోస్టును నాగిరెడ్డికి కట్టబెట్టారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖాగోయల్ నియామకం అయ్యారు.ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు కట్టబెట్టారు.ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, మల్టీజోన్-2 ఐజీగా డీఎస్ చౌహాన్,విపత్తు నిర్వహణ ఫైర్ డీజీగా విక్రమ్‌సింగ్,పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర బదిలీ అయ్యారు.హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు హైదరాబాద్ లాఅండ్‌ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్ సిద్దిపేట కమిషనర్‌గా ఎస్‌ఎం.విజయ్ కుమార్,ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ,నారాయణపేట ఎస్పీగా జీ.వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా అనురాధ ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్,వెస్ట్ జోన్ డీసీపీగా చింతమనేని శ్రీనివాస్,మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా రవి గుప్తా బదిలీ అయ్యారు.

# రాయిలాపూర్ చెరువు పరిస్థితిని పరిశీలించిన తహసీల్దార్





**చెరువు పక్కన మట్టి కొట్టుకుపోవడంతో వెంటనే చర్యలు చేపట్టాలి..**
**ప్రమాదాలు నివారించాలంటూ స్పష్టమైన సూచనల..**
**చెరువుల వద్ద భద్రత చర్యలు తప్పనిసరి..**
**తాహసిల్దార్..**
**ప్రజల సమాచారం మేరకు పెద్ద చెరువును సందర్శించిన రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి..**

**రామాయంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)** రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామ పెద్ద చెరువును తహసీల్దార్ రజనీకుమారి అధికారుల బృందంతో కలిసి శనివారం పరిశీలించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువులోకి వరద నీరు అధికంగా చేరడంతో చెరువు కట్ట వద్ద ఏర్పడిన బుంగల పరిస్థితిని ఆమె స్వయంగా చూసి ఆరా తీశారు.చెరువు పక్కన ఉన్న కల్వర్టు వద్ద మట్టి కొట్టుకుపోవడం గమనించిన ఆమె,అక్కడ మట్టి తిరిగి పోసి బలపర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చెరువుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భనలో మండల ఆర్.ఐ.గౌసోద్దీన్, జిపిఓ శ్రవణ్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

**నారాయణపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)** పర్యాటక రంగంలో నారాయణపేట జిల్లాను అగ్రగామిగానిలుపుదామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలోని మూడ్ మల్ గ్రామం వద్ద గల బృహత్ శిలాయుగ నిలువు రాళ్ళకట్టడములు దేశంలోనే అతి పెద్దవని,ఈ బృహత్ శిలాయుగ కట్టడాలు3 వేల సంవత్సరాల పూర్వం నిర్మించినవని ఈ మూడ్ మల్ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె చెప్పారు.ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం జిల్లా టూరిజంశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ముడు మాల్ నిలువురాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణమని అన్నారు.నిలువు రాళ్లకుయునెస్కో శాశ్వత గుర్తింపు లభిస్తే మాత్రం ప్రపంచస్థాయిలో ప్రత్యేక స్థానం వీటికి దక్కుతుందన్నారు. అప్పుడు అంతర్జాతీయ స్థాయిలో వీటికి ప్రాధాన్యం ఉంటుందని అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడంతో పాటుఉద్యోగ అవకాశాలు,మౌలిక వసతులు మెరుగవుతాయని,పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. నిలువురాళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని పర్యాటక చారిత్రక,పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దుతామని వివరించారు.గత మార్చిలో రాష్ట్ర పర్యాటక



సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు నిలువు రాళ్ళను పరిశీలించారు.ఈ ప్రాంతాన్ని పర్యాటక పరంగా తీర్చిదిద్దేందుకు ఆదేశించడం జరిగిందని,ఈ ప్రాంతంలో లేఅవుట్ తో పాటు ఒక మ్యూజియం,అన్ని వసతులతో కూడిన కాటేజ్ లను నిర్మించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. నిలువురాళ్ళ పరిర క్షణ,వసతి సౌకర్యాల ఏర్పాటుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని,ఈ ప్రాంతాన్ని పర్యాటక పరంగా ఎలా అభివృద్ధి చేయాలి.? ఏమేమి సౌకర్యాలు కల్పించాలనే యాక్షన్ ప్లాన్ తో ముందుకు వెళ్తామని కలెక్టర్ చెప్పారు. మూడుమాల్ నిలువురాళ్ళ గురించి భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు,కళాశాలలో విద్యా ర్థులకు మూడ్ మల్ నిలువు రాళ్ళ విశిష్టత గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయా లని ఆమె సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అందరికి ప్రపంచ పర్యాటక దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నుంచి వచ్చిన డా.ప్రవీ ణ్ రాజ్,మూడ్ మల్ నిలువు రాళ్ళ విశిష్టతను నిలువురాళ్ళ వర సలను ప్రాచీన కాలంలో కాలగణనానికి ఉపయోగించి ఉంటారని, ఇక్కడ



నక్షత్ర సప్తర్షి మండలం,సింహరాశి,ధ్రువ నక్షత్రం కనిపి స్తాయని,ఈ ఆధారాలు ప్రాచీన మానవులఖ గోళశాస్త్ర జ్ఞానాన్ని సూచిస్తాయని,పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఇటీవల పాఠశాల కళాశాల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రశం సా పత్రాలను అందజేశారు. కార్యక్రమ ప్రారంభంలో మక్తల్ కు చెందిన ఆద్యకళ నాట్య మండలినేతృత్వంలో చిన్నారులు చేసిన భరతనాట్య నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకోగా నృత్యం ప్రదర్శించిన చిన్నారు లను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ప్రపంచ పర్యాటకదినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించిన డిపి ఆర్ఓ/టూరిజంశాఖ అధికారి ఎం.ఏ.రషీద్ ను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,కలెక్టరేట్ ఏవో జయసుధ,బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖలీల్,తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం,కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి ఉత్సవాలు

**రామాయంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)** :తెలంగాణ ఉద్యమ ఆరాధ్యుడు,స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి పురస్కరించుకొని రామాయంపేట పట్టణంలోని సిద్దిపేట ఎక్స్ రోడ్ వద్ద జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలను బీసీ సంక్షేమ సంఘం,పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.జయంతి సభలో పాల్గొన్న మెట్టు గంగారం మాట్లాడుతూ...బాపూజీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని,ఆయన ఆలోచనలు యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు.పీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు మాట్లాడుతూ...తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన బాపూజీని చరిత్ర చిరస్మరణీయంగా గుర్తుంచుకుంటుందని అన్నారు.రమేష్ రెడ్డి మాట్లాడుతూ...కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలకు తెలుగు రాష్ట్రాలు ఋణపడి ఉన్నాయని కొనియాడారు.పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొద్దుల రమేష్



మాట్లాడుతూ...బాపూజీ చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన త్యాగాలను తరతరాలకు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పోచమ్మల గణేష్,పద్మశాలి సంఘం నాయకులు పెంటయ్య,బల్ల పెంటయ్య,నరేందర్, మోహన్ శ్రీశైలం,చింతల స్వామి,సుంకోర్సు దామోదర్ కైలాస్,చిలక వెంకటేశం,టైలర్ రాము, బొద్దుల సత్యనారాయణ,వల్లకాటి రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రం కోసం పరితపించిన మహా వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ..

**ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**
**పాల్గొన్న పద్మశాలి పొదుపు సంఘం సభ్యులు**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** కొండా లక్ష్మణ్ నేటి యువతకు ఆదర్శనీయుడని శ్రీమార్కండేయ పద్మశాలి పొదుపు సంఘం అధ్యక్షులు గంజి వెంకటేష్ అన్నారు.శనివారం మాజీ మంత్రి,దివంగత నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను పద్మశాలిపురం శ్రీ మార్కండేయ భవనంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గంజి వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధులు,గొప్ప తెలంగాణ వాది,నిబద్ధత ఉన్న నాయకులు అని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామని ఆయన కొనియాడారు.పద్మశాలి జాతిలో అరుదైన ధృవతార అని,ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడని,తెలంగాణ సాధన ఉద్యమ యోధుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారులు మసున వెంకటేష్,గడ్డం సత్యనారాయణ,పెగుడ సూర్యకిరణ్,సంకురి జయప్రకాష్ ఉప్పమురి నిరంజన్,మునగపటి వెంకటేష్,ఉపాధ్యక్షులు మెగిలి కృష్ణ,బొడా నర్సింహ,ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి రవీందర్,కోశాధికారి గంజి రాజు,సహాయక కార్యదర్శిలు బస రాములు,కైరంకొండ గోపాల్,గంజి లాలీశ్వర్,గుజ్జరి వెంకటేష్,గడ్డం మహేష్,సంభరపు బాలరాజు,పులి లక్ష్మణ్ ప్రసాద్,పార్థసారథి పొదుపు సంఘం అధ్యక్షుడు పున్న సోమయ్య,దుస పోచయ్య,గుద్దేటి రాములు,పద్మజ్యోతి యువజన సంఘం సభ్యులు కురపటి బలస్వామి,ఉప్పల మహేష్,యాంజల మహేష్ రాజ్,రుద్ర శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్ కోరని శ్రీలతామహాత్మా



**రాజేంద్రనగర్,సెప్టెంబర్26(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాజేంద్రనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోరని శ్రీలత మహాత్మ అన్నారు.శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా తెలంగాణ భవన్ కు వెళ్లి కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని కేటీఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.శ్రీలత మహాత్మా 2016 నుంచి 2020 వరకు బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ గా ఉన్నారు.2024లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలు తట్టుకోలేక తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. సాధ్యం కానీ హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారని వెల్లడించారు.దీంతో కాంగ్రెస్ పార్టీలో నాయకులు ఇమడలేక బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.అనంతరం మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రజల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పాలకులు విఫలమయ్యారని అన్నారు.కాంగ్రెస్ పార్టీని వీడి అభివృద్ధి కోసం నిరంతరం పని చేసే బీఆర్ఎస్‌లో చేరడం సంతోషంగా ఉందన్నారు.రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం పని చేస్తామని అన్నారు.ప్రజల సమస్యలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతామని వివరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి,ఎడ్లకాడి సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులనే గెలిపించుకుందాం..

**కొల్చారం మండల ప్రజల తీర్పు ఎటువైపు.!**

**కొల్చారం,సెప్టెంబర్27(సూర్యరేఖ)**ఎన్నికల్లో గెలిచి..స్థానికంగా ఉండి ప్రజల సమస్యల కోసం పనిచేసే నాయకుడినే గెలిపించుకోవాలని ఆలోచనలో కొల్చారం మండలం ప్రజలు ఉన్నట్లు తాజా సమాచారం. పదవి వచ్చినంక స్థానికంగా ఉండక..పదవి మండలం...పయనం పట్టణం..మా సమస్యలు తీర్చేవారు ఎవరు..!అనే కోణంలో ప్రజలు చాలా ఆసక్తికరంగా..ఆలోచన చేస్తున్నట్లు సమాచారం..ఏ పార్టీ నాయకుడు అయినా సరే మా సమస్యలు తీర్చే నాయకుడు కావాలి..అని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపించారు.గత 15 రోజుల క్రితం యూరియా బస్తాల కోసం పగలు రాత్రి అనక, నరకయాతన చూసామని ప్రజలు ఆరోపించారు.ఏ ఒక్క నాయకుడు ప్రజల కోసం కొల్చారం మండలంలో ధర్నా చేసిన పాపాన పోలేదని,వివిధ గ్రామాల రైతుల ఆరోపిస్తున్నారు.ఏ పార్టీ నాయకుడైనా సరే మా సమస్యలు పరిష్కరించాలి..మా గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడాలి..అటువంటి నాయకుడిని ఎన్నుకునే ఆలోచనలో కొల్చారం మండల ప్రజలు ఉన్నట్లు తాజా సమాచారం.

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ





**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత..**
**డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు..**
**బుద్వేల్ రైల్వేస్టేషన్ లో రూ.54 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనుల ప్రారంభం..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దవ్ పల్లి డివిజన్ బుద్వేల్ రైల్వే స్టేషన్ లో రూ.54 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేపడుతున్న అండర్ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు,స్థానిక నాయకుల తో కలిసి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... రాజేంద్రనగర్ సర్కిల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు.వచ్చే ఎన్నికల లోపు రాజేంద్రనగర్ రూపురేఖలు మారుస్తామన్నారు. ప్రజల సమస్యల పరిష్కరించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని తెలిపారు.పైప్ లైన్ నిర్మాణంతో బుద్వేల్ రైల్వే స్టేషన్ తో పాటు పలు కాలనీల ప్రజల ఇబ్బందులు తొలిగిపోతాయని అన్నారు. కాలనీల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారిస్తునట్లు చెప్పారు. ఇది వరకు కాలనీలలో డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు కాలనీల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఓ వైపు అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంతో చేపడుతూనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ చెప్పారు.నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం అండతో నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కోసం తన వంతుగా కృషి చేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం.సాయిలక్ష్మీ, డీజీఎం జవహర్ అలీ,,టి.ప్రేమ్ గౌడ్,సరికొండ వెంకటేష్ ధనుంజయ అడికె జనార్ధన్,సోమ శ్రీనివాస్ గుప్తా,బాబురావు,జీవన్ గౌడ్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ప్రజాసేవకు అంకితం..

**కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)** కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రావుల చంద్రశేఖర్ రావు బీఆర్ఎస్ పార్టీ స్టేట్ మైనారిటీ నాయకులు ముకిద్ చందా అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని తెలంగాణ భవన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ...సమాజ సేవకుడు కొండాలక్ష్మణ్ బాపూజీ తన జీవితమంతా పేదల,బలహీన వర్గాల కూలీ వర్గాల అభ్యున్నతికి అంకితం చేశారని అన్నారు. విద్య ఉపాధి సమానత్వం కోసం పోరాడుతూ అనేక సేవా కార్యక్రమాలు చేశారని వివరించారు.ఆయన నమ్మిన విలువలు సేవే మనిషి గొప్పతనం సమానత్వమే సమాజ బలమని వ్యాఖ్యానించారు.ఆయన జయంతి సందర్భంగా ఆయన చూపిన మార్గంలో నడవాలని,సమాజంలో ఏ వర్గం వెనుకబడకుండా అందరికీ న్యాయం,సమానత్వం,అభివృద్ధి కలగాలని కోరుకుంటున్నట్లు వివరించారు.తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి,బీఆర్ఎస్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,రాము యాదవ్,జహీరా?న్,జీవన్ దాస్,ఎడ్లకాడి సూర్యం,భాస్కర్,జె.సునీల్,రాజు,కొంపల్లి జగదీష్,రమేష్ అశోక్ కుమార్,రిషి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగ అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేద్దాం

**సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుందాం..**
**మెదక్ పర్యాటక రంగ అభివృద్ధి ఎమ్మెల్యే ధ్యేయం.**
**పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..**
**కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి..**
**టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్**



**రామాయంపేట,సెప్టెంబర్27(సూర్యరేఖ)**
పర్యాటక రంగ అభివృద్ధి కోసం అందరం కలిసి కృషి చేద్దామని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్ అన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మెదక్ పర్యాటకరంగ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లి వాటిలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించడానికి ముందుకెళ్లామన్నారు. ముఖ్యంగా మెదక్ జిల్లాలో పర్యటక రంగం విషయంలో ఎమ్మెల్యే రోహిత్ రావు ఎంతో మక్కువ చూపుతున్నారని,ఇటువంటి సమయంలో పర్యటక రంగం అభివృద్ధికి పార్టీలకతీతంగా ముందుకు రావాలన్నారు. పర్యటక రంగ అభివృద్ధి అయితే అన్ని విధాలుగా అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. మెదక్ జిల్లాలో ఏడుపాయల దేవస్థానం,మెదక్ చర్చి, ఖిల్లా,చల్మెడ తిరుమలస్వామి దేవస్థానం, అక్కన్నపేట ఫకీర్ సాబ్ గుట్ట,పోచారం అభయారణ్యంతో పాటు పలు పర్యాటక కేంద్రాల అభివృద్ధి మరింత వేగంగా జరిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ఈ విషయంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావుతో పాటు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.తక్కువ సమయంలోనే పర్యటక కేంద్రాలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకోవడంతో పాటు ఎంతో అభివృద్ధి చెందాయని ఆయన గుర్తు చేశారు.ఈ విషయంలో ఏదైనా ఇబ్బందులు,సమస్యలు,రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అవసరమైతే ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి విన్నవించే విధంగా ఉండాలన్నారు. గతంలో ప్రభుత్వాలు పర్యటక కేంద్రాలను పట్టించుకోలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పర్యటకశాఖకు కేంద్రాలకు మంచి గుర్తింపు వచ్చిందని ఆయన గుర్తు చేశారు.మెదక్ జిల్లాలో గల పర్యటక స్థలాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం ఏవైనా సమస్యలు ఉన్నాయని తెలిస్తే త్వరితగతిన వాటిని పరిష్కరించేందుకు ముందుకు రావడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని ఆయన కొనియాడారు.మచ్చలేని వ్యక్తిగా ఈ స్వార్థం లేకుండా ప్రజలకు సేవ చేసిన మహనీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.

## కార్మికులకు అండగా ఉంటాం..

**నూతన వస్త్రాల పంపిణీలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్27(సూర్యరేఖ)**నిరంతరం ప్రజల కోసం పని చేస్తే పారిశుధ్య కార్మికులకు తాము అండగా ఉంటామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లో సోమ శ్రీనివాస్ జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులు,వాటర్ వర్క్ కార్మికులకు దసరా పండుగా సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, టి.ప్రేమ్ గౌడ్, డివిజన్ ప్రసిడెంట్ దనంజయ్,జీవన్ గౌడ్,హనుమంత్ సాగర్,కాళిదాస్,సోమ సందీప్,పల్లపు జగన్,లక్ష్మారెడ్డి,మల్లేష్,పోతరాజ్ సురేష్,సోమఅశోక్,రవి ముదిరాజ్,దుర్గా ప్రసాద్,గట్టు అంజనేయులు,నవీన్,శ్రీను,సాగర్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీకి బీజేపీ నేతల ఘన నివాళులు



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 27(సూర్యరేఖ)** నాంపల్లి ప్రాంతంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి అనుబంధ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయం సహకారదర్శి ప్రభు పూజారితో పాటు పలువురు రాష్ట్ర జిల్లాల నాయకులు పాల్గొని అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రముఖ స్వతంత్ర సమరయోధులు తెలంగాణ తొలి దశ మలి దశ ఉద్యమకారుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయుడని కొనియాడారు.

## కొల్చారంజడ్పీటిసి అభ్యర్థి రేసులో..ఆశావాహులు







**కొల్చారం,సెప్టెంబర్27(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండల జడ్పీటిసి అభ్యర్థి రేసులో ఆశావాహులు,నువ్వా నేనా అన్నట్టుగా ఉన్నారు.ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ నుండి మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన ముత్యం ప్రవీణ్ కుమార్ కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన యాబన్నగారి రవితేజరెడ్డి కొల్చారం మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన తుంకులపల్లి సంతోష్ రావు కొల్చారం మండలం జడ్పిటిసి అభ్యర్థి రేసులో ఉన్నారు.

## ప్రభుత్వ ఐటిఐలో అధునాతన సాంకేతిక కేంద్ర ఏటీసీ ప్రారంభోత్సవ కార్యక్రమం



**సిద్దిపేట** : కుకునూ రుపల్లి ప్రభుత్వ ఐటిఐలో అధునాతన సాంకేతిక కేంద్ర ఏటీసీ ప్రారంభోత్సవ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా హైదరాబాద్ లోని మల్లేపల్లి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మొత్తం 65 అధునాతన సాంకేతిక కేంద్రాలను మంత్రులతో కలిసి వర్చువల్ గా ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జీవితంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలి. లక్ష్యం కోసం ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలి. వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మారుతున్న కాలం తో సాంకేతిక నైపుణ్యం అలవర్చుకోవాలి. ప్రభుత్వం విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను బహిర్గతం చేసి వారికి ఉపాధి అవకాశాలు అందించడం కోసం అధునాతన సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ఐటిఐ లలో కొత్త కొత్త కోర్సులు చేర్చి శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు ఉపాధి అందించేలా రూపొందించడం జరిగిందని ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణతో తక్షిణ ఉపాదితో పాటు పై చదువులు సైతం చేసుకోవచ్చునీ విద్యార్థులకు సూచించారు.అనంతరం చెక్కపై మిషన్ ద్వారా బొమ్మలు చేసే విధానాన్ని పరిశీలించి చెక్కతో విద్యార్థులు చేసిన పలు పరికరాల ను పరిశీలించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ రమణ, టిజిఐఐసి, మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరుల పాల్గొన్నారు.



## జై హనుమాన్ కోసం నిరీక్షణ తప్పదు

రేపు జనవరి నెలతో హనుమాన్ వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోతాయి. హీరో తేజ సజ్జ నుంచి మిరాయ్ వచ్చింది కానీ దర్శకుడు ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో మరో సినిమా ఇప్పటిదాకా మొదలుకాలేదు. నందమూరి మోక్షజ్ఞ డెబ్యూ మూవీ అన్నీ ఓకే అనుకున్నాక ఆగిపోవడం ఊహించని ట్విస్టు. ఒకవేళ అనుకున్నట్టే సవ్యంగా జరిగి ఉంటే ఇప్పటికో పాతిక శాతం పూర్తయ్యేది. రణ్వీర్ సింగ్ తో బాలీవుడ్ సినిమా సైతం ఫోటో షూట్ తర్వాత క్యాన్సిల్ కావడం ఇంకో పరిణామం. ఇన్ని హెచ్చుతగ్గుల మధ్యలోనూ ప్రశాంత్ వర్మ తన నిర్మాణ పర్యవేక్షణలో మహా కాళీ, అధీర అనే రెండు సూపర్ హీరో మూవీస్ తీస్తున్నాడు.ఇక ప్రశాంత్ వర్మ భుజాల మీద ఉన్న అతి పెద్ద బాధ్యత జై హనుమాన్. ప్రకటించి నెలలు గడిచిపోతున్నప్పటికీ ఇంకా సెట్స్ పైకి వెళ్ళకపోవడంతో ఫ్యాన్స్ అనుమానపడిన సందర్భాలు లేకపోలేదు. కాంతార చాప్టర్ 1 ప్రమోషన్లలో హీరో రిషబ్ శెట్టి దానికి క్లారిటీ ఇచ్చాడు. కాంతార మీద పూర్తి దృష్టి పెట్టడం వల్ల పారలల్ గా జై హనుమాన్ చేసే అవకాశం లేకపోయిందని, స్క్రిప్ట్ చెప్పినప్పుడు తాను స్పెల్ బౌండ్ అయ్యానని, ఎప్పుడెప్పుడు మొదలుపెట్టాలని ఎదురు చూస్తున్నానని అన్నాడు. అంటే ఇంకో నెల రెండు నెలల్లో స్టార్ట్ కావొచ్చు. అయితే జై హనుమాన్ కోసం కాస్త ఎక్కువ నిరీక్షణ తప్పేలా లేదు. ఎందుకంటే అక్టోబర్ లేదా నవంబర్ లో జై హనుమాన్ చిత్రీకరణ మొదలైనా పూర్తయ్యేనాటికి కనీసం ఏడాది పడుతుంది. ఆపై పోస్ట్ ప్రొడక్షన్లు, విఎఫ్ఎక్స్ లు, మార్కెటింగ్, ప్రమోషన్లు వగైరాలు ఎక్కువ సమయం డిమాండ్ చేస్తాయి. అంటే 2027 సంక్రాంతికి కూడా డౌటే. పైగా రిషబ్ శెట్టి కేవలం జై హనుమాన్ కు మాత్రమే కమిట్ మెంట్ ఇవ్వలేదు.



## అమీషా పటేల్ సంచలన స్టేట్‌మెంట్!


ఒకప్పటి స్టార్ హీరోయిన్ అమీషా పటేల్50 ఏళ్లు వచ్చినప్పటికీ బ్యాచ్‌లర్ లైఫ్ లీడ్ చేస్తోంది. పెళ్లి చేసుకోకుండా వరుస చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది.ఎంత బిజీగా ఉన్నప్పటికీ పలు ఇంటర్వ్యూలో పాల్గొంటూ వార్తల్లో నిలుస్తోంది. ఈక్రమంలో.. గత కొద్ది కాలంగా ఈ అమ్మడు పెళ్లి చేసుకోబోతుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అమీషా పటేల్ ఓ హీరోపై షాకింగ్ కామెంట్స్ చేసింది. "హాలీవుడ్ సూపర్ స్టార్ టామ్ క్రూజ్ అంటే నాకు పిచ్చి. ఎవరైనా అతనితో పాడ్‌కాస్ట్ చేయగలిగితే.. దయచేసి నన్ను కూడా పిలవండి. నా చిన్నప్పటి నుంచి నాకు టామ్ క్రూజ్ అంటే చాలా ఇష్టం. నా ఫైల్స్‌లో కూడా అతని ఫొటో ఉండేది. నా గదిలో ఉన్న ఏకైక పోస్టర్ అతనిదే. టామ్ క్రూజ్ ఎప్పటికీ నా ఫస్ట్ క్రష్. నేను అతని కోసం ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఏకంగా అతనితో ఒక రాత్రి గడపడానికి కూడా వెనకాడను. ఒకవేళ నాకు అవకాశం వస్తే పెళ్లి కూడా చేసుకుంటాను. అతనికి అంత పెద్ద అభిమానిని నేను ఎందుకో కారణం తెలియదు. కానీ ఆయన అంటే పడిచచ్చిపోతాను" అని అందరికీ షాకిచ్చింది. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన కామెంట్స్ సోషల్ మీడియాలో దుమారం రేపుతున్నాయి. ఈ అమ్మడు అంత ఒపెన్ కావడంతో అంతా షాక్ అవుతూ పలు రకాలుగా స్పందిస్తున్నారు.

## బికిని ఫొటోలపై సాయి పల్లవి క్లారిటీ




పద్ధతైన పాత్రలు, అద్భుతమైన డ్యాన్సులు, క్లాసీ లుక్ వీటి గురించి మాట్లాడుకోగానే మొదట గుర్తుకు వచ్చేది హీరోయిన్ సాయి పల్లవి. సాంప్రదాయ లుక్‌లో కనిపిస్తూ కోట్లాది మంది ఫ్యాన్స్‌ను తన సొంతం చేసుకున్న ఈ బ్యూటీకి సంబంధించి లేటెస్ట్‌గా బికిని ఫొటోలు వైరల్ అయ్యాయి. తన సోదరితో విదేశాలకు వెకేషన్‌కు వెళ్ళిన ఈ మలయాళ ముద్దుగుమ్మ.. బికినీ ధరించినట్లు కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ హాట్ టాపిక్‌గా మారాయి. ఇక ఈ ఫోటో చూసిన ఆమె అభిమానులు.. తలలు పట్టుకుంటున్నారు. ఇవి నిజమైన ఫొటోలు కాకపోవచ్చు, ఎఐ ద్వారా క్రియేట్ చేసినవి కావచ్చు అంటూ భిన్న అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. తాజాగా వీటిపై ఇన్‌డైరెక్ట్‌గా క్లారిటీ ఇస్తూ సాయి పల్లవి ఓ పోస్ట్ పెట్టింది. ట్రిప్‌కు సంబంధించిన పూర్తి వీడియోను షేర్ చేస్తూ.. 'పైన కనిపిస్తున్నవన్నీ నిజంగా తీసిన ఫొటోలు.. ఏఐ ఫొటోలు కాదు' అనే క్యాప్షన్ ఇచ్చింది. దీంతో.. ఆమె షేర్ చేసిన వీడియోలో బికిని ఫొటోలు లేకపోవడంతో.. బికిని ఫొటోలు ఏఐవి.. ఇప్పుడు తను షేర్ చేసినవి నిజమైనవి అంటూ క్లారిటీ ఇచ్చింది. దీంతో ఆమె బికిని ధరించలేదు అని క్లారిటీ రావడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు.

## 'కొత్తలోక' సీక్వెల్.. వీడియోతో ప్రకటన



మలయాళంలో తెరకెక్కిన 'కొత్తలోక: చాప్టర్1' కాసుల వర్షం కురిపించింది. అయితే, ఈ సినిమాకు సీక్వెల్‌ను తాజాగా మేకర్స్ ప్రకటించారు. ఈ క్రమంలోనే ఒక వీడియోను పంచుకున్నారు. రూ. 30 కోట్లతో చిన్న సినిమాగా విడుదలైన కొత్తలోక ఏకంగా రూ. 267 కోట్ల గ్రాస్ మార్క్‌ను దాటేసి రికార్డ్ క్రియేట్ చేసింది. అత్యధిక వసూళ్లు రాబట్టిన మలయాళ చిత్రంగా నిలిచింది. దేశంలోనే మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమాగా రికార్డ్ క్రియేట్ చేసింది. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమాను దర్శకుడు డామినిక్ అరుణ్ తెరకెక్కించారు. ఇందులో కల్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో నటించారు. కొత్తలోక చాప్టర్1లో టొవినో థామస్, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రల్లో మెరిశారు. అయితే, సీక్వెల్‌లో వీరి పాత్ర కీలకం కానున్నట్లు తెలుస్తోంది. తాజాగా విడుదలైన పార్ట్2 వీడియోలో వారిద్దర మధ్య జరిగిన సంభాషణను చూపించారు. సీక్వెల్‌ను కూడా డామినిక్ అరుణ్ తెరకెక్కించనున్నట్లు ప్రకటించారు. తాజాగా విడుదలైన ప్రత్యేక ప్రోమో అభిమానులను మెప్పిస్తుంది. షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. విడుదల తేదీ, నటీనటుల వివరాలు త్వరలో ప్రకటించనున్నారు.




## దేవర వార్షికోత్సవం.. ఫ్యాన్స్ కోసం స్పెషల్ షో

జూనియర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా నటించిన దేవర చిత్రం నేటికి ఏడాది పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రబృందానికి వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు చిత్రబృందం కూడా దేవర వన్ ఇయర్ పూర్తి చేసుకున్న సందర్భంగా దేవర 2 త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లబోతున్నట్లు ప్రకటించింది. అయితే ఈ సినిమా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అభిమానుల కోసం చిత్రబృందం స్పెషల్ షోని ఏర్పాటు చేసింది. కూకట్‌పల్లిలోని అర్జున్ థియేటర్‌లో రాత్రి 9 గంటలకు దేవర సినిమాను ప్రదర్శించబోతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు కొరటాల శివ దర్శకత్వం వహించగా.. జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటించాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 27న విడుదలై దాదాపు రూ.500 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.



## ప్రేమ మాయాజాలాన్ని అనుభూతి చెందండి

బాలీవుడ్ యంగ్ బ్యూటీ సోనమ్ బజ్వా బ్యాక్ టు బ్యాక్ చిత్రాలతో తీరక లేకుండా గడుపుతోంది. ప్రస్తుతం ఈ అమ్మడు నటిస్తున్న సినిమాల్లో 'నిక్కాజలిదార్-4' ఒకటి. ఈ సినిమా 'నిక్కాజలిదార్-3'కు సీక్వెల్‌గా రాబోతుంది. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి సిమెర్జిత్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. రెజ్లింగ్ పై ఆసక్తి లేని ఓ పంజాబీ వ్యక్తి, ఉత్సాహభరితమైన హర్యాన్వీ స్త్రీని కలిస్తాడు. పరిచయం కాస్త ప్రేమగా మారిన తర్వాత తన ప్రపంచం మారిపోయినట్లుగా గ్రహిస్తాడు. వారు ప్రేమలో పడిన తర్వాత ఏం జరిగింది ఎలాంటి.. ప్రమాదాలు ఎదుర్కొన్నారనేది ఈ మూవీ కథ. దీనిని గున్బీర్ సింగ్ సిద్ధూ, మన్మోర్డ్ సిద్ధూ, అమ్రీత్ షేర్ సింగ్, రాంనీత్ షేర్ సింగ్ నిర్మిస్తున్నారు. ఇందులో సోనమ్ అమ్మీ విర్క్, నిర్మల రిషి, నిషా బానో, సోనియా కౌర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన సోనమ్ వరుస అప్డేట్స్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈక్రమంలో.. తాజాగా, సోనమ్ బజ్వా 'నిక్కాజలిదార్-4'చిత్రానికి సంబంధించిన ఓ ప్రేమ పాట రాబోతున్నట్లు ప్రకటించింది. "సెప్టెంబర్ 28న విడుదలవుతున్న మా సినిమా పాటతో ప్రేమ మాయాజాలాన్ని అనుభూతి చెందండి. మీ హృదయాన్ని వెచ్చదనంతో నింపే మనోహరమైన ఈ సాంగ్‌ను మీ ప్లే లిస్ట్‌లో చేర్చుకోండి" అనే క్యాప్షన్ జత చేసింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,